E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో పని చేయుటకు నియోజకవర్గాలవారీగా విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387



PUBLISHED: TELANGANA సంపుటి : 01 సంచిక : 141 బుధవారం, ఏప్రిల్ 29, 2026 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-


# సీఎం రేవంత్ సంచలన నిర్ణయం

## కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీబీఐ విచారణకు రంగం సిద్ధం!



హైదరాబాద్ :తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపిన కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి ఆరోపణలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విచారణ వేగాన్ని పెంచారు. ఈ ప్రాజెక్టుపై తక్షణమే సీబీఐ విచాంఁణ చేపట్టాలని కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే మంత్రులే స్వయంగా ఢిల్లీకి వెళ్లి, సీబీఐ డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాలు, నిధుల మళ్లిం పుపై పూర్తిస్థాయి నిజాన్ని బయట పెట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో తదుపరి చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయ నిపుణులు అభిషేక్ సింఘ్వీతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చించారు. గతంలో ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక చెల్లుబాటులో ఉందని, ప్రస్తుతం ఈ అంశంపై ఏ కోర్టులోనూ కేసులు పెండింగ్‌లో లేవని న్యాయ నిపుణులు తేల్చి చెప్పారు. దీనివల్ల సీబీఐ విచారణ కోరడానికి చట్టపరంగా ఎటువంటి అడ్డంకులు లేవని ప్రభుత్వం భావిస్తోంది.కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన తప్పులను ఎండగట్టేందుకు ప్రభుత్వం ఒక పక్కా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. న్యాయ నిపుణుల సలహాల మేరకు ముందుకు సాగుతూ, తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదనే పట్టుదలతో సీఎం ఉన్నారు. ప్రాజెక్టు వైఫల్యాలపై ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, అందుకే కేంద్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని మంత్రులకు సూచించారు.ఈ కీలక సమీక్షా సమావేశంలో మంత్రులతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు మరియు ఇతర ముఖ్య కార్యదర్శులు పాల్గొన్నారు. ప్రభుత్వ వ్యూహాన్ని బట్టి చూస్తే, త్వరలోనే కాళేశ్వరం ఫైళ్లు సీబీఐ చేతికి వెళ్లే అవకాశం కనిపిస్తోంది. ఇది రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి మలుపులు తిరుగుతుందో చూడాలి.

# రైల్వే స్టేషన్ల అభివృద్ధిపై

## సీఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి బహిరంగ లేఖ



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఒక బహిరంగ లేఖ రాశా రు. రాష్ట్రంలోని కీలకమైన రైల్వే స్టేషన్ల వద్ద ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని, మౌలిక సదుపాయాల కల్ప నలో రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని ఈ లేఖ లో ఆయన కోరారు. ముఖ్యంగా చర్లపల్లి మరి యు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి పను లపై కిషన్ రెడ్డి ప్రధానంగా దృష్టి సారి ంచారు.చర్లపల్లి రైల్వే స్టేషన్ గురించి ప్రస్తా విస్తూ.. అక్కడ రోడ్లు చాలా ఇరుకుగా ఉండ టం వల్ల ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కిషన్ రెడ్డి తెలి పారు. స్టేషన్ అందుబాటులోకి వస్తే రద్దీ మరి ంత పెరుగుతుందని, అందుకే వెంటనే అక్కడి రోడ్లను విస్తరించాలని కోరారు. అంతేకా కుండా, వాహనాల పార్కింగ్ కోసం రైల్వే స్టేషన్ సమీపంలో అదనంగా మరో 5 ఎకరాల భూమిని కేటాయించాలని ముఖ్యమంత్రిని విజ ్ఞప్తి చేశారు.అదేవిధంగా, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి కూడా లేఖలో వివరించారు. అక్కడ కూడా రోడ్లు ఇరుకుగా ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, రోడ్డు విస్తరణ పనులను రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేయాలని కోరారు. ఈ పనులన్నీ పూర్తయితేనే ప్రయాణికులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు అందుతాయని, కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ంగా ఈ అంశాలపై దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి తన లేఖలో కోరారు.

# తెలంగాణ కొత్త డీజీపీగా

## సీవీ ఆనంద్ నియమకం ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో కీలక మార్పు చోటు చేసుకుంది. రాష్ట్ర కొత్త డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గా సీనియర్ ఐపీఎస్ అధికారి సి.వి. ఆనంద్‌ను ప్రభుత్వం నియమించింది. ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో, ప్రభుత్వం ఆయన స్థానంలో సీవీ ఆనంద్‌ను ఎంపిక చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్య తలు నిర్వరి స్తున్న ఆయన, త్వరలోనే డీజీపీగా బాధ్యతలు స్వీకరిం చనున్నారు.అనుభవం కలిగిన సమర్థవంతమైన అధికారి సీవీ ఆనంద్ 1991 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. తన సుదీర్ఘ కెరీర్‌లో ఆయన అనేక కీలక పదవులను సమర్థవం తంగా నిర్వహించారు. హైదరాబాద్ మరియు సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా రెండుసార్లు పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. శాంతి భద్రతల పరిరక్షణలో కఠినంగా వ్యవహరిస్తారనే పేరున్న ఆనంద్, పోలీస్ శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. ముఖ్యంగా హైదరాబాద్ ట్రాఫిక్ విభాగంలో మనం ఇప్పుడు చూస్తున్న 'ఈ-చలాన్' వ్యవస్థను ప్రవేశపెట్టడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.మహిళల భద్రత, డ్రగ్స్ నియంత్రణలో ప్రత్యేక కృషి కేవలం శాంతి భద్రతలే కాకుండా, సామాజిక భద్రతపై కూడా ఆయన ప్రత్యేక ముద్ర వేశారు. మహిళల రక్షణ కోసం 'షీ టీమ్స్' (రాఎజు ుముఎం) బలోపేతం చేయడం, డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు 'హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్' (ఎ-చీజుఔ)ను ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు ఆయన పనితీరుకు నిదర్శనం. గతంలో సివిల్ సప్లైస్ కమిషనర్‌గా, ఏసీబీ డీజీగా కూడా పనిచేసి పాలనలో తనదైన ముద్ర వేశారు. అవార్డులు మరియు గుర్తింపుసీవీ ఆనంద్ వృత్తిపరంగానే కాకుండా డీడారంగంలో కూడా ప్రతిభ కనబరిచారు. ఆయన గతంలో క్రికెట్ క్రీడాకారుడిగా కూడా రాణించారు. ఎన్నికల నిర్వహణలో ఆయన చూపిన అత్యుత్తమ పనితీరుకు గాను కేంద్ర ఎన్నికల సంఘం నుంచి జాతీయ అవార్డును అందుకున్నారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చేతుల మీదుగా అందుకోవడం విశేషం. సుదీర్ఘ అనుభవం, టెక్నాలజీపై పట్టు ఉన్న సీవీ ఆనంద్ రాకతో తెలంగాణ పోలీస్ వ్యవస్థ మరింత పటిష్టం కానుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఎన్నికల తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు పెంచే ఆలోచన లేదు




న్యూ ఢిల్లీ :ఏప్రిల్ 29న బంగాల్‌లో పోలింగ్ ముగిసిన తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతారన్న ఊహాగానాలను కేంద్రం తోసిపుచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచే ప్రణాళికలు ప్రభుత్వానికి లేవని కేంద్ర ప్రభుత్వ వర్గాలు మంగళవారం తెలిపాయి. "పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే ప్రతిపాదన ఏదీ లేదు" అని పశ్చిమాసియా పరిణామాలపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెట్రోలియం, కార్యదర్శి సుజాత శర్మ అన్నారు. బుధవారం బంగాల్‌లో పోలిం గ్ ముగిసిన తర్వాత రిటైల్ ఇంధన ధరలను పెంచుతారా అన్న ప్రశ్నకు ఆమె ఈ మేరకు సమాధానమిచ్చారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఘర్షణల కారణంగా గత రెండు నెలల్లో ముడి చమురు ధరలు 50 శాతానికి పైగా పెరిగినప్పటికీ, రిటైల్ పెట్రోల్, డీజిల్ ధరలు రికార్డు స్థాయిలో వరుసగా నాలుగో ఏడాది కూడా స్థిరంగా ఉన్నాయి.

## గూగుల్ రాకతో ఏపీ రూపురేఖలు

# మారబోతున్నాయి



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ సాంకేతిక చరిత్రలో నేడు ఒక మరుపురాని రోజని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివర్ణిం చారు. విశాఖపట్నం జిల్లా తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. గూగుల్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థ ఏపీకి రావడం కేవలం విశాఖకే కాకుండా, మొత్తం రాష్ట్రానికే ఒక 'గేమ్ ఛేంజర్' అని ఆయన పేర్కొన్నారు. ఈ అద్భుత అవకాశం కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి, గూగుల్ సంస్థకు ముఖ్యమంత్రి మనస్ఫూర్తిగా ధన్యవా దాలు తెలిపారు.రాబోయే రోజుల్లో టెక్నాలజీ హబ్‌గా తర్లువాడ పేరు ప్రపంచవ్యా ప్తంగా మార్మోగుతుందని చంద్ర బాబు ఆశాభా వం వ్యక్తం చేశారు. కేవలం సెర్చ్ ఇంజిన్‌గా ప్రార ంభమైన గూగుల్, నేడు భారతదేశ అభివృద్ధికి 'గ్రోత్ ఇంజిన్'గా మారిందని కొనియాడారు. ఈ ఏఐ డేటా సెంటర్ ఒక గిగావాట్ సామర్థ్యంతో పనిచేస్తుందని, దీనివల్ల భారతదేశానికి ఆంధ్రప్రదేశ్ ఒక అంతర్జాతీయ డేటా గేట్‌వేగా నిలుస్తుందని వివరించారు. కొత్త ఆవిష్కరణ లకు ఏపీ ఎప్పుడూ స్వాగతం పలుకుతుందని, రాష్ట్రం టెక్నాలజీ రంగంలో సగర్వంగా తలెత్తుకునే రోజులు వచ్చేశాయని చెప్పారు.ఈ భారీ ప్రాజెక్టును గూగుల్ సంస్థ, అదానీ మరియు ఎయిర్‌టెల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల భాగస్వామ్యంతో చేపడుతుండటం విశేషమని సీఎం అన్నారు. గూగుల్ వద్ద ఉన్న ఆధునిక ఆలోచనలు, ఏపీ ప్రభుత్వానికి ఉన్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కలిస్తే అద్భుతాలు సృష్టించవచ్చని ఆయన చెప్పారు. 2028 సెప్టెంబర్ నాటికి ఈ డేటా సెంటర్ నిర్మాణం పూర్తి కావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అయితే అంతకంటే రెండు మూడు నెలల ముందుగానే పూర్తి చేసేందుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి మరికొన్ని కీలక విషయాలను కూడా ముఖ్యమంత్రి పంచుకున్నారు. ఈ ఏడాది జూలైలో భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో అనకాపల్లి జిల్లా మరో రంగారెడ్డి జిల్లాగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాకుండా, ప్రాజెక్టులను కార్యరూపంలోకి తీసుకురావడంలో ముందుంటామని నిరూపించామన్నారు. జూన్ 1న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభం కానుండటం శుభపరిణామమని, పెట్టుబడుల రాకతో ఏపీ మళ్ళీ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని చంద్రబాబు స్పష్టం చేశారు.

# కర్కోటకుడు, హిట్లర్


## కేసీఆర్‌పై ప్రభుత్వ విప్ తీవ్ర వ్యాఖ్యలు




హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 10 ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన.. మాజీ ముఖ్య ంమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై.. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ లోని సీఎల్పీ మీడియా సెంటర్‌లో మాట్లాడిన ఆది శ్రీనివాస్.. కేసీఆర్ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కంటే ముందు గత 10 ఏళ్ల పాలన అత్యంత నియంతృత్వంగా సాగిందని మండిపడ్డారు. ఈ క్రమంలోనే కేసీఆర్‌పై విమర్శలు చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హిట్లర్ తరహాలో వ్యవహరించారని.. ఆయన ఒక కర్కోటకుడు అంటూ సంచలన ఆరోపణలకు తెర తీశారు. ఈ క్రమంలోనే ఇటీవల తెలం గాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ఆవిర్భావ సమావేశంలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా ఆది శ్రీనివాస్ స్పందించారు.బీఆర్ఎస్ పార్టీ 10 ఏళ్ల అవినీతిపై కేసీఆర్ మాట్లాడి ఉంటే బాగుండేదని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన తప్పులను ఆయన సొంత కుటుంబ సభ్యులే బయటపెడుతున్నారని ఆరోపించారు. సారు రారు.. కారు రాదు అంటూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలను గుర్తు చేసిన ఆది శ్రీనివాస్.. ఆ మాటలకు కేసీఆర్ వద్ద సమాధానం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ వరంగల్ సభపైనా ఆది శ్రీనివాస్ విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ దోచుకున్నందుకు.. రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పేందుకు వరంగల్ సభ పెట్టుకోవాలని హితవు పలికారు.అదే సమయంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. తెలంగాణలో రైతుల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తోందని ఆది శ్రీనివాస్ తేల్చి చెప్పారు. వరంగల్‌లో రైతు సభ పెట్టడానికి బీఆర్ఎస్ పార్టీకి ఏం హక్కు ఉందని నిలదీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండున్నర ఏళ్లుగా రైతులు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 28 నెలల్లోనే రాష్ట్రంలోని అన్నదాతల కోసం రూ. 1,52,656 కోట్లు ఖర్చు చేసినట్లు ఆది శ్రీనివాస్ లెక్కలతో సహా వివరించారు.ఇక అదే గత బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో కేవలం రూ. 2,88,670 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో రైతులకు నెలకు సగటున రూ. 2532 కోట్లు ఖర్చు చేస్తే.. ప్రస్తుత రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో రూ.5452 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు వివరించారు.

## అమరావతి - హైదరాబాద్ మధ్య

# బుల్లెట్ ట్రైన్



విశాఖపట్నం, ఏప్రిల్ 28: ? చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం త్వరలోనే ఐటీపట్నం కాబోతోందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. గతంలో చంద్రబాబు సైబరా బాద్ నిర్మించారని.. ఐటీ అభివృద్ధిలో సైబర్ టవర్‌ది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. చంద్ర బాబు విజన్‌కు సెల్యూట్ చేస్తున్నామని అన్నాంఁ. ఆయనను దేశం గర్వించే విజనరీ లీడర్‌గా కేంద్ర మంత్రి అభివర్ణించారు. యువనేత లోకేశ్ ఎనర్జీ, నాయకత్వం అద్భుతమని కొనియాడారు. సమస్యల పరిష్కారంలో యువనేతలకు లోకేశ్ ఆదర్శమని పేర్కొన్నారు. తయారీ రంగంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయని, భవిష్యత్తులో ఎలక్ట్రానిక్స్ తయారీ అత్యంత కీలకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీలో భారత్ కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. 2024 నుంచి సెమీకండక్టర్ల తయారీపై కేంద్రం దృష్టి సారించిందని తెలిపారు. గూగుల్ వంటి ప్రముఖ సంస్థలు విశాఖపట్నానికి రావడం శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.జూన్ 1 నుంచి విశాఖపట్నం రైల్వే జోన్‌ను నోటిఫై చేస్తామని కేంద్ర మంత్రి ప్రకటించారు. అమరావతి - హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య 70 నిమిషాల్లో, చెన్నై నుంచి అమరావతికి 112 నిమిషాల్లో ప్రయాణం సాధ్యమవుతుందని వివరించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల 08 నిమిషాల్లో ప్రయాణం చేయవచ్చన్నారు. చెన్నై నుంచి కోల్‌కతా మధ్య రైల్వే లైన్లను 4 లేన్లుగా విస్తరించే పనులు చేపడతామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

## మా ఫోన్‌లను హ్యాక్ చేస్తున్నారు..


# ఎవరినీ వదలం



సంగారెడ్డి, ఏప్రిల్ 28: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ మూర్ఖత్వం.. హిట్ల ర్‌ను మించిపోయిందని మండిపడ్డారు. కాంగ్రె స్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌పై దాడి కేసులో జైల్లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే క్రిశాంక్‌ను హరీశ్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది ఐపీఎస్‌లు తమ ఫోన్‌లను.. ఇంటి ముందున్న సిసి కెమెరాలను హ్యాక్ చేస్తున్నారని ఆరోపించారు. బెంగళూరు నుంచి హ్యాకర్లను తీసుకొచ్చి తమపై నిఘా పెడుతున్నారన్నారు. 'అలాంటి అధికారులు జాగ్రత్త.. మీరు రిటైర్డ్ అయినా మిమ్మల్ని వదలం' అని హెచ్చరించారు.మన్నే క్రిశాంక్‌తో పాటు ఏడుగురిపై అక్రమ కేసు పెట్టారని మాజీ మంత్రి మండిపడ్డారు. ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ అక్రమ కేసులు పెడుతోందని ఆరోపించారు. రైతులు, రాష్ట్ర ప్రజల పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. ఎవరు మాట్లాడితే వాళ్లపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీపై అక్రమ పోస్టులు పెడుతున్నారని పోలీసులకు క్రిశాంక్ ఫిర్యాదు చేశారని తెలిపారు. కాంగ్రెస్ వాళ్లపై కేసులు పెట్టాల్సింది పోయి ఫిర్యాదు చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు పెట్టారని మండిపడ్డారు. నాన్ బెయిలబుల్ కేసు ఎలా పెడతారని ప్రశ్నించారు. బెయిల్ ఇవ్వాల్సిన కేసును పాత కేసులు చూపెట్టి జైల్లో వేశారని ఆరోపించారు. ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తే కేసు పెడతారా అని మాజీ మంత్రి హరీశ్ రావు నిలదీశారు.

# పీసీపీఎన్డీటీ చట్టం కింద స్కాన్ సెంటర్ నమోదు సస్పెన్షన్

**తెలుగు గళం న్యూస్ జనగామ ఏప్రిల్ 16**


COLL/JN/PESH/GNRL/0021/2026-ADDITIONAL COLLECTOR O/O DCO 1/277/2026

GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE COLLECTOR & DISTRICT MAGISTRATE, JANGAON DISTRICT

Rc.No. 15/CEA-PCPNDT/2026 Date:
16.04.2026

To
Smt. Asampally Laxmi Narsamma, Owner; Dr. A. Swapna Asampalli; Dr. D. Mounika Dongala

Sub: Order of Suspension of PCPNDT Registration No. 28/DEMO/DMHO/JN/2023 under Section 20(2) — Reg.
Ref: Investigation Report dated 11.04.2026; Enforcement Action Plan dated 11.04.2026

In exercise of powers under Section 20(2) of the PCPNDT Act, 1994, the Registration Certificate No. 28/DEMO/DMHO/JN/2023 is hereby SUSPENDED with immediate effect, pending inquiry, on the following grounds:

(i) Address on PCPNDT certificate does not match original Form A and equipment invoice addresses — violation of S.19(1) read with Rule 13;
(ii) PCPNDT inspection checklist has date and time left blank;
(iii) DLAA Committee minutes not available in file;
(iv) BMW service certificate was expired when revised certificate was issued.

During suspension: (a) No pre-natal diagnostic procedure shall be performed; (b) Ultrasound equipment shall not be operated for PCPNDT procedures; (c) Suspended certificate shall be surrendered within 3 days; (d) Contravention attracts prosecution under S.23.

Digitally signed by Sandeep Kumar Jha Date:16-04-2026 12:10:22

Collector & DM / District Appropriate Authority (PCPNDT)

Copy to:
- State AA (Dir. Public Health) in favour of kind information and necessary action
- DM&HO, Jangaon in favour of kind information and necessary action and seizure
- Nodal Officer PCPNDT in favour of kind information and necessary action and seizure
- Commissioner of Police , Warangal for information
- Spare File

జనగాం జిల్లా కలెక్టర్ ఓ జిల్లా మేజిస్ట్రేట్ సందీప్ కుమార్ ఝా ఉత్తర్వుల మేరకు,పిసిపిఎన్డిటి చట్టం, 1994 ప్రకారం ఒక స్కాన్ సెంటర్ నమోదు ధృవపత్రాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేశారు.డోంగల ప్రాంతానికి చెందిన అసంపల్లి లక్ష్మీ నర్సమ్మ యాజమాన్యంలో నడుస్తున్న (డా. ఎ. స్వప్న అసంపల్లి, డా. డి. మౌనిక ఆధ్వర్యంలో) స్కాన్ సెంటర్‌కు చెందిన పిసిపిఎన్డిటినమోదు నెం. 28/డిఇఎంఓ /డిఎంహెచ్ఓ /జెఎన్/2023 ను సెక్షన్ 20(2) కింద విచారణ పూర్తయ్యే వరకు తక్షణ ప్రభావంతో నిలిపివేశారు.ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణాలుగా అధికారులు పలు లోపాలను గుర్తించారు.ముఖ్యంగా నమోదు ధృవపత్రంలో ఉన్న చిరునామా మరియు ,ఫాలం-ఎ పరికరాల ఇన్వాయిస్‌లలో ఉన్న చిరునామాలు సరిపోకపోవడం, ఇన్స్పెక్షన్ చెక్‌లిస్ట్‌లో తేదీ, సమయం నమోదు చేయకపోవడం, డిఎల్ఎఎ కమిటీ సమావేశపు నిమిషాలు అందుబాటులో లేకపోవడం, అలాగే బయోమెడికల్ వేస్ట్ సేవా ధృవపత్రం గడువు ముగిసిన విషయాలు వెలుగులోకి వచ్చాయి.సస్పెన్షన్ కాలంలో గర్భపూర్వ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదని, అల్ట్రాసౌండ్ పరికరాన్ని పిసిపిఎన్డిటి సంబంధిత విధానాలకు ఉపయోగించరాదని ఆదేశించారు. అలాగే సస్పెండ్ చేసిన ధృవపత్రాన్ని మూడు రోజులలో అప్పగించాలని పేర్కొన్నారు.ఈ ఆదేశాలను ఉల్లంఘించినట్లయితే పిసిపిఎన్డిటి చట్టం సెక్షన్ 23 ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ ఉత్తర్వుల ప్రతులను రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డిఎం-హెచ్ఓ జనగాం,పిసిపిఎన్డిటి నోడల్ అధికారి మరియు వరంగల్ పోలీస్ కమిషనర్‌కు పంపించారు.

# విత‌ంతువులకు రూ.20 వేల ఆర్థిక సాయం దరఖాస్తులు ఆహ్వానం”

**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రిల్ 28(తెలుగుగళం)న్యూస్:** గ్రామీణాభివృద్ధి సంస్థ ఆదేశాల మేరకు జాతీయ కుటుంబ ప్రయోజిత పథకం (ఎన్ఎఫ్‌బీఎస్) కింద వితంతు మహిళలకు ఆర్థిక సాయం అందించనున్నట్లు సత్తుపల్లి పురపాలక సంఘం అధికారులు తెలిపారు. 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, 2017 ఏప్రిల్ 13 తర్వాత భర్తను కోల్పోయిన మహిళలు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. అర్హులైన వారికి ఒకసారి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేయనున్నట్లు వెల్లడించారు.అర్హులైన మహిళలు మీసేవ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, అవసరమైన పత్రాలతో కలిసి మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. దరఖాస్తుతో పాటు పాస్‌పోర్ట్ సైజు ఫోటో, రేషన్ కార్డు ప్రతులు, మరణ ధృవీకరణ పత్రం, వయస్సు ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డులు, ఆదాయ ధృవీకరణ పత్రం, కుటుంబ సభ్యుల వివరాలు, బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్ కాపీ సమర్పించాలని తెలిపారు.
అర్హులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పురపాలక సంఘం అధికారులు కోరారు.

# మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ చేరుకున్న పెనుబల్లి యువకుడు మోతి కుమార్




**సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్28(తెలుగుగళం) న్యూస్:** ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని పెనుబల్లి మండలం వియం బంజర్ నివాసి ఐన బి.రంజా కుమారుడు బి.మోతి కుమార్ భారతదేశ యువకుడిగా దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలనే ధృడ సంకల్పంతో ప్రారంభించిన మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ (5,364 మీటర్లు) ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.ఇండియా నుంచి నేపాల్‌లోని ఖాట్మండు విమానాశ్రయం ద్వారా లుక్ల వరకు చేరుకుని, అక్కడి నుంచి తీవ్ర చలి, ఆక్సిజన్ కొరత, ప్రమాదకరమైన పర్వత మార్గాల్లో ఎదురైన ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ మొత్తం 53 కిలోమీటర్ల ట్రెక్కింగ్‌ను 26 గంటల 9 నిమిషాల 47 సెకండ్లలో పూర్తి చేయడం జరిగింది.

**ఈ ప్రయాణంలో తన ప్రధాన లక్ష్యం ---**

భారత జాతీయ పతాకాన్ని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వద్ద గర్వంగా ఎగురవేసి దేశ గౌరవాన్ని నిలబెట్టడం. సాధారణ కుటుంబం నుంచి వచ్చి, ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ఈ స్థాయికి చేరుకోవడం తనకు ఎంతో గర్వంగా ఉంది అని ఈ విజయం తన వ్యక్తిగత సాధన మాత్రమే కాదు అని, దేశ యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని నమ్ముతున్నాను అన్నారు.త్వరలోనే ప్రపంచంలోనే అత్యున్నత శిఖరమైన మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించి భారత త్రివర్ణ పతాకాన్ని మరింత ఎత్తులో ఎగురవేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాను అని అన్నారు.తనను ఈ స్థాయికి తీసుకువచ్చిన నా కుటుంబ సభ్యులు, స్నేహితులు, మార్గదర్శకులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నాగర్ కర్నూలు జిల్లాలో గాలివాన బీభత్సం.. తడిసిముద్దైన వడ్లు, మొక్కజొన్న..!



**నాగర్ కర్నూలు** జిల్లాలో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. మంగళవారం సాయంత్రం 6:30 గంటల సమయంలో ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు రావడంతో బలమైన గాలులు వీచాయి. ఈదురు గాలుల ధాటికి పలు చోట్ల వృక్షాలు నేలకొరిగాయి. వ్యవసాయ మార్కెట్‌లో రైతులు అమ్మకానికి తీసుకొచ్చిన వడ్లు, మొక్కజొన్న తడిసిముద్దయ్యాయి. కాంటా చేయని ధాన్యం తడిసిపోవడంతో రైతులు ‘అయ్యో.. చెడగొట్టు వాన ఎంత పనిచేసింది’ అని గగ్గోలు పెట్టారు.వాతావరణ మార్పులతో ఈదురుగాలుల ఉధృతికి భారీ ఫ్లెక్సీలు చిరిగిపోగా.. ఉరుముల శబ్దాలకు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. గాలి గందరగోళం నుంచి తేరుకోకముందే ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఉన్నట్టుండి వాన పడడంతో రోడ్లపై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. భారీ వర్షం పడే అవకాశమున్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచించారు.

# క్షేత్ర స్థాయి పర్యవేక్షణ చేయాలి: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**- పెట్రోల్ బంక్ లలో నిల్వలను పరిశీలించి నివేదికలను అందించండి**





**తెలుగు గళం న్యూస్ జనగామ ఏప్రిల్ 28**

జనగామ జిల్లాలో ఇంధన సరఫరా విషయంలో ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు సహకరించాలని, అవసరమైన మేరకే పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో తహసీల్దార్, సివిల్ సప్లై, పోలీస్, లీగల్ మెట్రాలజీ శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి నిల్వలను పరిశీలించాలని సూచించారు.పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నప్పటికీ “స్టాక్ లేదు” అనే బోర్డులు పెట్టే బంక్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా పెట్రోల్ లేదా డీజిల్ కొరత ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 00 333 లేదా రాష్ట్ర విపత్తుల హెల్ప్‌లైన్ 1077కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.ముందస్తుగా క్యాన్లలో అధిక పరిమాణంలో ఇంధనం నిల్వ చేసుకోవద్దని కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్ షాలోం, ఆర్డీవోలు గోపిరామ్, వెంకన్న, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, వైద్య, సంక్షేమ శాఖల అధికారులు మరియు పెట్రోల్ బంక్ డీలర్లు పాల్గొన్నారు.

# జిల్లా రైతుల పట్ల కలెక్టర్ నిర్లక్ష్య వైఖరి అత్యంత శోచనీయం

**- ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నిర్వహణ లోపాలపై ఎఐకెఎస్ తీవ్ర ఆగ్రహం**
**-భూక్య చందు నాయక్**
**- తెలంగాణ రైతు సంఘం**
**- జిల్లా ప్రధాన కార్యదర్శి.**



**తెలుగు గళం న్యూస్ జనగామ ఏప్రిల్ 28**

జిల్లావ్యాప్తంగా ధాన్యం సేకరణ తన గుప్పెట్లో పెట్టుకుని రవాణా కాంట్రాక్టర్, గన్ని బ్యాగుల కాంట్రాక్టర్, మరియు మిల్లర్లకు రావాల్సిన గత సంవత్సరాల బకాయి మిల్లింగ్ బిల్లులో 18 కోట్లను రిలీజ్ చేయపోవడంతో మిల్లర్లు ధాన్యం దిగుమతి చేయక పోవడంతో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ విమర్శించారు.జనగామ జిల్లా కలెక్టర్ అనునిత్యం దాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తున్నట్టు ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప సమస్యలు పరిష్కారం చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారని స్థానికంగా ఉండే సమస్యలను అర్థం చేసుకోకుండా చట్టాలు అన్ని పనులు చేస్తాయని భావిస్తూ ఉండడం వలన రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి సుమారు నెలరోజుల అవుతున్నప్పటికీ నేటికీ రవాణా సౌకర్యం ట్రాన్స్పోర్ట్ పూర్తిస్థాయిలో లారీలు అందుబాటులో లేకపోవడంతో దాన్యం కాంట పూర్తయినప్పటికిని సెంటర్ల వద్ద రోజుల తరబడి నిల్వ ఉండడం వలన గన్ని బ్యాగులు పూర్తిగా చెదలు పట్టిపోతున్నాయని మరియు కాంట పూర్తయిన తర్వాత లిఫ్టింగ్ చేయకపోవడంతో వెయిట్ లాస్ అవుతుందని, జిల్లా కలెక్టర్ వ్యవహార శైలి వలన మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. పొట్టి రకం దాన్యం పేరుతో మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధర తగ్గిస్తున్నారని రైతుల వద్ద డబ్బులు వసూలు చేయడం చట్ట విరుద్ధమని అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పరిశీలించి సాధారణ రకం ధాన్యాన్ని గుర్తించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ బీరయ్య రమావత్ మీట్యా నాయక్ ఆత్మూరు ఎల్లయ్య తాండ్ర ఆనందం పురుషుల కుమార్ రైతులు సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి: ఏబీవీపీ డిమాండ్



**తెలుగు గళం న్యూస్ వీరపట్నం, ఏప్రిల్ 28** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శంషాబాద్ విభాగ్ పరిధిలోని వీరపట్నం జిల్లా మలగలపల్లి చౌరస్తాలో విద్యార్థులు బస్సులను నిలిపివేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఏబీవీపీ వీరపట్నం జిల్లా కన్వీనర్ పయ్యంశెట్టి జగదీష్ మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా సుమారు రూ.10,000 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. హైకోర్టు పలు మార్లు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించినా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు.ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి నేరుగా ఫీజులు వసూలు చేయాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే బకాయిలను విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్రపల్లి మహేందర్, ఢిల్లీ భానుప్రసాద్, స్టేట్ టెక్నికల్ సెల్ కో-కన్వీనర్ చింతల గుణవంత్ రెడ్డి, స్టేట్ వనవాసి కో-కన్వీనర్ మునవత్ రాజేష్, ఎస్ఎఫ్ఎస్ స్టేట్ కో-కన్వీనర్ పుప్పాల ఆదర్శ్, స్టేట్ సోషల్ మీడియా కో-కన్వీనర్ వెంకటరమణ, విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ జ్యోతి ప్రసాద్, నగర కార్యదర్శి వినయ్ పాల్గొన్నారు.

# మేడారంలో నవోదయ స్కూల్ వెంటనే మంజూరు చేయాలి

**- ములుగు జిల్లాపై కేంద్రం నిర్లక్ష్యం అసహ్యం**
**- ప్రమాదంలో గిరిజన విద్యార్థుల భవిష్యత్తు**



**తెలుగు గళం న్యూస్ ములుగు ఏప్రిల్ 28**

మేడారం వంటి గిరిజన ప్రాంతంలో జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటు విషయంలో జరుగుతున్న నిర్లక్ష్యం జిల్లా విద్యార్థుల భవిష్యత్తును చీకటిలోకి నెట్టే చర్యగా తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు తాటి నీలాద్రి తీవ్రంగా ఖండించారు.ప్రతి జిల్లాకు ఒక నవోదయ పాఠశాల ఉండాలని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలున్నప్పటికీ, ములుగు జిల్లాను పక్కన పెట్టడం వెనుక కారణాలను భారత ప్రభుత్వం వెంటనే వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు.ఉత్తర భారత రాష్ట్రాలకు వరుసగా నవోదయ పాఠశాలలు మంజూరు చేస్తూ, దక్షిణ రాష్ట్రాలపై వివక్ష చూపడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన మండిపడ్డారు.మేడారం (సమ్మక్క-సారలమ్మ), తాడ్వాయి, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట, వాజేడు, నూగూరు (వెంకటాపురం), గోవిందరావుపేట వంటి ఏజెన్సీ మండలాల్లో వేలాది గిరిజన విద్యార్థులు నాణ్యమైన ఉచిత నివాస విద్య కోసం ఎదురుచూస్తున్నా ఇప్పటికీ స్పందన లేకపోవడం అత్యంత దురదృష్టకరమన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ములుగు జిల్లా పరిస్థితిని అత్యవసరంగా పరిగణించి, మేడారం ప్రాంతంలోనే నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలని, లేకపోతే గిరిజన సంఘాలు, విద్యార్థి సంఘాలతో కలిసి భారీ స్థాయిలో ఆందోళనలు, రహదారి దిగ్బంధనలు చేపట్టి ప్రభుత్వాన్ని కదిలించేందుకు సిద్ధమవుతున్నామని తాటి నీలాద్రి హెచ్చరించారు.గిరిజనుల విద్య, హక్కుల కోసం ఈ పోరాటం మరింత ఉధృతం అవుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి వట్టం జనార్దన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎట్టి రాజబాబు, సహాయ కార్యదర్శి వట్టం సురేష్, కోశాధికారి సోలం సురేష్, మండల ఉపాధ్యక్షులు కోరం సుధాకర్, పిట్టల నాగేష్, చాట్ల విజయ్, తాటినాగేష్ పాల్గొన్నారు.

# పిల్లకాల్వ నిర్మాణానికి వ్యతిరేకంగా కాట్రపల్లి రైతుల ఆందోళన

**- ఆర్డీవోకు వినతి--భూములు కోల్పోతామంటూ ఆవేదన**



తెలుగు గళం న్యూస్ వరంగల్/రాయపర్తి ఏప్రిల్ 28

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పరిధిలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన చిన్నకారు, సన్నకారు రైతులు తమ వ్యవసాయ భూముల మీదుగా ప్రతిపాదించిన పిల్లకాల్వ నిర్మాణానికి తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ మేరకు వారు రాయపర్తి ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు.రైతులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రతిపాదిత కాల్వ ద్వారా తమ ప్రాంతానికి ఎలాంటి సాగునీటి ప్రయోజనం కలగదని పేర్కొన్నారు. ఇది పెద్ద ఎత్తున 50--100 ఎకరాలకు నీరు అందించే ప్రాజెక్ట్ కాదని, స్థానిక రైతులకు ఉపయోగం ఉండదని తెలిపారు.అదేవిధంగా, ఈ కాల్వ ద్వారా చెక్‌డ్యామ్‌లు లేదా చెరువులు వంటి నీటి నిల్వ సదుపాయాలు ఏర్పడవని, దీర్ఘకాలిక ప్రయోజనం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంకా, కాల్వ నిర్మాణం వల్ల తమ బోర్లు, పైపులైన్లు మరియు ప్రస్తుత సాగునీటి వనరులు దెబ్బతినే ప్రమాదం ఉందని, దీనివల్ల పంటల సాగు తీవ్రంగా ప్రభావితం అవుతుందని చెప్పారు. ముఖ్యంగా ఒక ఎకరం భూమి ఉన్న రైతులు సుమారు 10 నుంచి 11 గుంటల వరకు భూమి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని, ఇది చిన్నకారు రైతులకు తీవ్రమైన నష్టమని అన్నారు.అదేవిధంగా, ఈ కాల్వ కొంతమంది భూమి యజమానులకు మాత్రమే అనుకూలంగా ఉండేలా కనిపిస్తోందని, ఇతర రైతులకు ప్రయోజనం లేకుండా కాల్వ వారి భూముల వద్దే ఆగిపోతున్నదని ఆరోపించారు.ఈ నేపథ్యంలో, తమ భూముల మీదుగా ప్రతిపాదించిన పిల్లకాల్వ నిర్మాణాన్ని వెంటనే రద్దు చేయాలని రైతులు ఆర్డీవోను కోరారు. రైతుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గర్భిణీ స్త్రీల పట్ల అపార మమకారం--సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య దంపతుల సేవలు ఆదర్శనీయం





తెలుగు గళం న్యూస్ జఫర్గఢ్ ఏప్రిల్ 28

జనగామ జిల్లా జఫర్గఢ్ మండలం రఘునాథ్‌పల్లి గ్రామంలో మంగళవారం రోజు గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య, ఆయన సతీమణి ఎడ్ల లీలావతితో కలిసి నిర్వహించిన గర్భిణీ స్త్రీల శ్రీమంతం కార్యక్రమం గ్రామ ప్రజల హృదయాలను గెలుచుకుంది. గ్రామంలోని ప్రతి ఒక్కరినీ తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ ఇంత ప్రేమతో, బాధ్యతతో కార్యక్రమాన్ని నిర్వహించడం నిజంగా అభినందనీయం.అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు చీరలు, గాజులు, పండ్లు, ఐరన్ టాబ్లెట్లు అందజేయడంతో పాటు"సర్పంచ్ కిట్"అందించడం ద్వారా వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఈ కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీల పట్ల ఆయనకు ఉన్న మానవతా దృక్పథం స్పష్టంగా ప్రతిబింబించింది.ప్రైవేట్ ఆసుపత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సురక్షిత ప్రసవాలు జరగాలని సూచిస్తూ, ఎమర్జెన్సీ పరిస్థితుల్లో తన స్వంత వాహనాన్ని పంపిస్తానని, అవసరమైతే ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించడం ఆయన సేవా భావానికి నిదర్శనం. ప్రజల సంక్షేమం కోసం ఎప్పుడూ ముందుండే నాయకుడిగా సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య మరోసారి తన కట్టుబాటును చాటిచెప్పారు.ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో గర్భిణీ స్త్రీలకు మెరుగైన సేవలు అందించాలని కోరుతూ గ్రామ అభివృద్ధికి తన అంకితభావాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు, గర్భిణీ స్త్రీలు మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రజల పట్ల ప్రేమ, సేవా తపన కలిగిన నాయకత్వం అంటే ఇదే అన్నట్లు సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య దంపతులు నిలిచారు.

# పేదల భూములపై అక్రమార్కుల కన్ను: చిన్నకోడెపాకలో అక్రమ పట్టాల రద్దుకు ధర్నా





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కొత్తపల్లి గోరి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండలంలోని చిన్నకోడెపాక గ్రామంలో భూ బాగోతం బట్టబయలైంది.గతంలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం కేటాయించిన విలువైన భూమిని, నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా పట్టా చేసుకున్నారని ఆరోపిస్తూ మంగళవారం గ్రామస్తులు కదం తొక్కారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి, అక్రమ పట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారీ ధర్నా నిర్వహించారు.

**అక్రమ పట్టాల వెనుక భారీ కుట్ర:**

ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ సుమలత ధర్మేందర్, గ్రామ నాయకుడు గట్టు ప్రదీప్ మాట్లాడుతూ.. గ్రామంలోని సర్వే నంబర్లు 268, 269, 270, 271లలో ఉన్న సుమారు 5 ఎకరాల 24 గుంటల భూమిని రేగుల సాంబయ్య అనే వ్యక్తి అక్రమ మార్గాల్లో తన పేరున పట్టా చేయించుకున్నారని మండిపడ్డారు. గతంలో అయితరాజు రంగనాయకమ్మ పేరు మీద ఉన్న ఈ భూమిని, ఆమె భర్త రామారావు 2008లో మరణించిన తర్వాత, ఫిబ్రవరి 2026లో ఎటువంటి ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించకుండానే సాగు భూమిగా చూపిస్తూ అప్పటి తహసీల్దార్ పట్టా చేశారని ఆరోపించారు. వాస్తవానికి ఈ భూమి పేదలకు ఇళ్ల స్థలాల (హౌస్ సైట్స్) కోసం ఉద్దేశించినదని, దీనిని సాగు భూమిగా మార్చడం వెనుక పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని వారు ధ్వజమెత్తారు.

**ఆదేశాలు ఉన్నా అమలు చేయని వైనం:**

మరో విస్తుపోయే అంశం ఏమిటంటే.. 1983లో ఆనాటి ప్రభుత్వం పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించిన సర్వే నంబర్ 1476 లోని భూమిని కూడా తడక సురేష్ అనే వ్యక్తి అక్రమంగా పట్టా చేసుకున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమాలపై జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయగా, ఆర్డీవో స్వయంగా గ్రామానికి వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. సదరు భూముల పట్టాలను వెంటనే 'హోల్డ్'లో పెట్టాలని తహసీల్దార్‌ను ఆదేశించినప్పటికీ, నేటికీ ఆ ఆదేశాలు అమలు కాకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**తహసీల్దార్ కార్యాలయం ముట్టడి:**

పట్టాల వివరాలపై తహసీల్దార్‌ను వివరణ కోరగా.. రికార్డులు అందుబాటులో లేవని, వివరాలు సేకరించడానికి మరింత సమయం కావాలని చెబుతూ కాలయాపన చేస్తున్నారని బాధితులు ఆరోపించారు. ప్రభుత్వ భూములను, పేదల ఇళ్ల స్థలాలను అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పొదిల కృష్ణ,బండారి రవీందర్, మెట్టేటి రమేష్, బొట్ల సాంబయ్య, కనకం రామన్, మార్కు,ముత్యారాములు,గ్రామ ప్రజలు గుంటి చంద్రమౌళి, బొట్ల చక్రపాణి, కునూరు రాజన్న, జూపాక మల్లేశం, మోడం సుభాష్, భాను, బిక్షపతి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయండి సిపిఎం

**కార్మికుల హక్కులను హరిస్తున్న మోడీ సర్కార్**



సత్తుపల్లి,ఆర్ సి,ఏప్రియల్28(తెలుగుగళం)న్యూస్: సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ సమావేశం రావి వీర వెంకయ్య భవన్లో జరిగింది ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ సిపిఎం జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు మాట్లాడుతూకార్మికుల మే 1, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే)ను ఘనంగా నిర్వహించాలని సిపిఎం పిలుపునిచ్చింది. కార్మికులు స్వతంత్రం నాటి నుండి పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్ లు తక్షణమే రద్దు చేయాలని అన్నారు కార్మిక వర్గం చరిత్రలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ రోజున, అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు, రైతులు, కూలీలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరింది.ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, కార్మిక హక్కుల హననం వంటి సమస్యలపై పోరాటాన్ని మరింత బలపరచాల్సిన అవసరం ఉందని సిపిఎం పేర్కొంది. కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత వంటి హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా స్థానికంగా ర్యాలీలు, సభలు, జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపింది. అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాల్గొని కార్మిక ఐక్యతను ప్రదర్శించాలని సిపిఎం నాయకులు సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, మోరంపూడి వెంకట్రావు, చావా రమేష్, సైదా, రాము, ఓ లేటి శ్రీహరి, చెరుకు రత్నకుమారి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మే 10లోపు స్వీయ గణన చేసుకోండి: పర్వతగిరి మండల ప్రజలకు కాంగ్రెస్ నేత సాయికృష్ణ పిలుపు



తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ఏప్రిల్ 28

వరంగల్ జిల్లా:వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వీయ గణన"ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని పర్వతగిరి మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ వంగ సాయికృష్ణ యాదవ్ పిలుపునిచ్చారు.ఏప్రిల్ 26వ తేదీ నుంచి మే 10వ తేదీ వరకు ప్రత్యేకంగా రూపొందించిన వెబ్ పోర్టల్ ద్వారా ప్రతి కుటుంబం తమ గృహ, కుటుంబ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం ప్రజలందరికీ చేరేలా మండల, గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కల్పించడం అవసరమని, ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు."స్వీయ గణన ద్వారా కుటుంబాల వాస్తవ పరిస్థితులు, సభ్యుల వివరాలు, గృహ సమాచారం ప్రభుత్వానికి సమగ్రంగా అందుబాటులోకి వస్తాయి. భవిష్యత్ సంక్షేమ పథకాల అమలులో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది"అని సాయికృష్ణ పేర్కొ న్నారు.కావున పర్వతగిరి మండల ప్రజలందరూ ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా మే 10వ తేదీలో పు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, పొరుగువారికి, బంధుమిత్రులకు కూడా విషయంపై అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మే డే ను విజయవంతం చేయండి: సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పిలుపు



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి

మే 1వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని (మే డే) జయప్రదం చేయాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణలో లక్షలాది మంది కార్మికులు సంఘటిత, అసంఘటిత రంగాలలో కనీస వేతనాలు, పని భద్రత లేకుండా శ్రమదోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.యజమానులు అదనపు గంటలు పని చేయించుకుంటూ కార్మికులను పేదరికంలోకి నెట్టేస్తున్నారని, దీనివల్ల కార్మిక కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయని విమర్శించారు.'పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప' అనే నినాదంతో కార్మికులు తమ హక్కుల కోసం ఐక్యమవ్వాలని ఆయన కోరారు.ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని దినాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులు అంటే కేవలం బానిసలు కాదని, దేశ సంపద సృష్టిలో కీలక భాగస్వాములని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వీసీకే పార్టీ యూత్ రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్,ఏఐసీసీటీయూ జిల్లా కార్యదర్శి కన్నూరు డానియల్, నాయకులు బంధు కాంతి,సుజాత, ఆత్మూరి శ్రీకాంత్,ఐసా రాష్ట్ర నాయకులు శిలపాక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలపై సొసైటీ అధికారులతో సర్పంచ్ రఘువంశీ గౌడ్ చర్చలు



తెలుగు గళం న్యూస్ ఐనవోలు/ఏప్రిల్ 28

హనుమకొండ జిల్లా:ఐనవోలు మండల రైతుల సమస్యల పరిష్కారం కోసం గ్రామ సర్పంచ్ గడ్డం రఘువంశీ గౌడ్ సొసైటీ అధికారులతో ప్రత్యేకంగా చర్చలు జరిపారు.ధాన్యం కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పంట రుణాల మంజూరులో జాప్యం, ఎరువుల సరఫరా, తరుగు, తేమ పేరిట జరుగుతున్న కోతలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు."రైతు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రావాలి. సొసైటీ ద్వారా అన్ని సౌకర్యాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే"అని సర్పంచ్ రఘువంశీ గౌడ్ అన్నారు. రైతుల పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటా నని, సమస్యల పరిష్కారం అయ్యే వరకు పోరాడతానని ఆయన స్పష్టం చేశారు.ఈ చర్చల సందర్భంగా సొసైటీ అధికారులు సానుకూలంగా స్పందించి, రైతుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో గ్రామ రైతులు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.


# టెన్త్ ఫలితాలకు కౌంట్‌డౌన్: ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు విడుదల



**తెలుగు గళం న్యూస్ వరంగల్/ఏప్రిల్ 28**

తెలంగాణలో పదో తరగతి ఫలితాలు ఈరోజు అనగా ఏప్రిల్ 29వ తేదీ బుధవారం విడుదల కానున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలు విడుదల చేయనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారులు తెలిపారు. ఈ ఏడాది మార్చి 14 నుంచి ప్రారంభమైన ప్రధాన పరీక్షలు ఏప్రిల్ 13న పూర్తయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాశారు. ఈ నెల 23వ తేదీతో జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తి కాగా, ఫలితాల విడుదలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఫలితాలు చూసుకునే వెబ్‌సైట్లు: https://bse.telangana.gov.in* https://results.bse.telangana.gov.in విద్యార్థులు హాల్ టికెట్ నంబర్‌తో ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. ఫలితాల విడుదల అనంతరం మార్కుల మెమోలను సంబంధిత పాఠశాలల్లో అందజేయనున్నారు.

# జనగణనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి:ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**

దేశాభివృద్ధిలో కీలకమైన జనగణన కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని భూపాల పల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఆయన స్వయంగా ఆన్‌లైన్ ద్వారా తన వివరాలను 'స్వీయ గణన' (Self-Enumeration) చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జిల్లాలో ఈ నెల 26న ప్రారంభమైన ఈ డిజిటల్ నమోదు ప్రక్రియ మే 10వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు [https://se.census.gov.in] (https://se.census.gov.in) వెబ్‌సైట్‌ను సందర్శించి, తమ మొబైల్ నంబర్ మరియు ఓటిపి ద్వారా లాగిన్ అయ్యి, జిల్లా, గ్రామం, పిన్ కోడ్ వంటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఇలా ఆన్‌లైన్ ద్వారా వివరాలు నమోదు చేసుకోవడం వల్ల సమయం ఆదా అవుతుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా, ఆన్‌లైన్ నమోదు పూర్తికాగానే వచ్చే ఐడి (×ఐ) నంబర్‌ను ప్రజలు జాగ్రత్తగా భద్రపరచుకోవాలని, మే 11వ తేదీ నుండి ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వచ్చినప్పుడు ఈ నంబర్‌ను వారికి తెలియజేయాలని ఎమ్మెల్యే వివరించారు. జిల్లా ప్రజలందరూ ఈ జనగణనలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఓ జవహర్, డిప్యూటీ ఎస్ఓ సతీష్ పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేషన్ డే మరియు పోషక ఆహార ప్రదర్శన కార్యక్రమం



**తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలు స్త్రీలు బాలింత స్త్రీలు, వారి పిల్లలు ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో ఒక పూట భోజనంతోపాటు, పాలు, గుడ్లు అందిస్తున్నారని దీనిని అందరూ సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యగా ఉండాలని కోరారు..మరిపెడ మండలం రాంపురం గ్రామం లోని అంగన్వాడి కేంద్రం అందరికీ ఆదర్శంగా పనిచేస్తుందని, అంగన్వాడీ ఒకటి, మూడవ సెంటర్ నిర్వాహకులు యం. యశోద, జీ. లలిత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆటపాటలు, విద్యను అందిస్తూ పాఠశాలకు సంసిద్ధులను చేస్తున్నాము 5 సంవత్సరాలు పూర్తయిన పిల్లలను పాఠశాలలో జాయిన్ చేయించుకుంటున్నాము అని తెలియజేశారు. దానిలో భాగంగానే గ్రాడ్యుయేషన్ డే నిర్వహించుకోవడం జరిగింది. అంగన్వాడీ కేంద్రంలో టీచర్స్ మరియు సిబ్బంది మెరుగైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు, సమాజానికి ఉపయోగపడే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిల్లల తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఒన్ సెంటర్ యం యశోద, త్రీ సెంటర్ జీ లలిత, హెల్త్ డిపార్ట్మెంట్ మహబూబి, ఆశలు అనురాధ, శారదా, ఆయమ్మ జీ నాగమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు రహదారిపై నిరసన,తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా"

- ధాన్యం కల్లాల పరిశీలన"
- వరి ధాన్యం,మొక్కజొన్నలు కొనుగోలు,ఎగుమతి చేయండి:
- అర్వపల్లి గోపాలరావు(తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి)

**తేమ శాతం లేకున్నా క్వింటాకు ఐదు కేజీలు కావాలట: మల్లూరు చంద్రశేఖర్(సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి )**

**సగం పైగా దళారులకు అమ్మారు: మోరంపూడి వెంకటేశ్వరరావు(రైతు సంఘం నేత)**

**వ్యవసాయ యంత్రాలకు డీజిల్ కొరత: కొత్తా సత్యనారాయణ(తెలంగాణ రైతుసంఘం జిల్లా నేత)**





**వేంసూరు,ఏప్రియల్28(తెలుగు గళం)న్యూస్:**

ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలశీలో మంగళవారం సీపీఎం అనుబంధ తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో నేతలు పలు గ్రామాలలో గల మొక్కజొన్నల,దాళ్వా వరి పంట కల్లాలను పరిశీలించి రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట గల విజయవాడ పోవు ప్రధాన రహదారిపై తమ పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి,సహకార సంఘాల కొనుగోలు కేంద్రాల ద్వారా తక్షణమే కొనుగోలు చేయాలని,తహశీల్దార్ అన్ని కల్లాలను పర్యవేక్షించాలని కోరుతూ రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని నాయబ్ తహశీల్దార్ బంతిరామ్ కు అందజేయగా ఆయన స్పందిస్తూ తహశీల్దార్ కల్లూరు సబ్ కలక్టర్ కార్యాలయం కు వెళ్ళారని రాగానే తెలిపి కలక్టర్ కు పంపుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం మండల





ప్రధాన కార్యదర్శి అర్వపల్లి గోపాలరావు మాట్లాడుతూ రైతులు పండించిన వరి,మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాల వద్ద,రహదారుల వెంబడి,కల్లాలలో కుప్పలుగా పోసి ఉన్నాయని వాతావరణంలో మార్పులు కలుగుతున్నాయని వర్షం పడే సూచనలు అగుపిస్తున్నాయని తక్షణమే కాటాలు వేసి కొనుగోళు ,, ఎగుమతులు ప్రారంభం చేసి రైతులను ఆదుకోవాలని లేకుంటే ఉధృత పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం పాల్గొన్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంలో దాళ్వా వరి పంట 20 వేల ఎకరాలలో,మొక్కజొన్న పంట ఐదువేల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేశారని కొన్ని గ్రామాలలో ధాన్యం తేమశాతం లేకున్నా కింటాకు ఐదు కేజీలు కోతకు సై అంటే కాటాలకు సై అని కొనుగోలు కేంద్రాల సిబ్బంది అంటూ రైతన్నలను అభద్రతకు గురి చేస్తున్నట్లు తెలిపారు. మిల్లర్లతో జిల్లా స్థాయి నుండి కింద వరకు అధికారులు కుమ్మకయి నిలువుదోపిడీ చేయడానికి రైతులకు కుచ్చు టోపీలు పెట్టడానికి యత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం తెలుస్తోందని కార్మిక కర్షక మైత్రితో పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. పాల్గొన్న రైతు నేత మోరంపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నిర్వహణ సక్రమంగా లేక పోవడంతో గన్నీ సంచుల కొరతతో,రాజకీయ గ్రహణంతో వేచి చూడలేక సగం పంటను దళారులకు తక్కువ ధరకు ఇప్పటికే అమ్ముకొని రైతులు నష్టపోయి ఉన్నారని,మిగిలిన పంటను కొనుగోలు చేయడంలో అలసత్వం చేయడం దుర్మార్గమని ప్రభుత్వం స్పందించాలని అన్నారు. రైతు సంఘం జిల్లా సీనియర్ నేత కొత్తా సత్యనారాయణ మాట్లాడుతూ వేసిన పంటను కోత కోయడానికి తూర్పాల పట్టడానికి వాడే యంత్రాలకు,ధాన్యాన్ని పంట చేల నుండి కొనుగోలు కేంద్రాలకు ఎగుమతి చేయడానికి ఉపయోగించే వ్యవసాయ యంత్రాలైన ట్రాక్టర్ లు నడపడానికి డీజిల్ కొరత సృష్టించడంతో అదనపు ధరకు నల్ల బజారులో కొనుగోలు చేయలేక రైతులు సతమత మవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో:రైతు సంఘం నాయకులు అర్వపల్లి వెంకటేశ్వరరావు, బేతిని నాగేశ్వరరావు, డంకర శ్రీను,రైతులు మల్లేశం,మహేష్, కామేశ్వరి,విజయ నిర్మల,పుల్లయ్య,సావిత్రి, సత్యనారాయణ, ప్రభాకర్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాలల రక్షణే లక్ష్యం:రేగొండలో 'చైల్డ్ సేఫ్టీ' అవగాహన సదస్సు





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజా పాలన ప్రణాళిక'లో భాగంగా 'చైల్డ్ సేఫ్టీ' (బాలల రక్షణ) అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. ఏప్రిల్ 27 నుండి మే 2వ తేదీ వరకు జరిగే ఈ ప్రత్యేక వారోత్సవాలను పురస్కరించుకుని కిశోర బాలికల సాధికారత కోసం 'స్నేహ సంఘాల' ఏర్పాటు ప్రక్రియను జిల్లా అధికారిణి మహేశ్వరి, ఐసీడీఎస్ సూపర్వైజర్ సంధ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారిణి మహేశ్వరి మాట్లాడుతూ బాల్య వివాహాలు సామాజిక అరిష్టమని, మైనర్ వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల బాలికల శారీరక,మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టప్రకారం అమ్మాయిలకు 21 ఏళ్లు,అబ్బాయిలకు 23 ఏళ్లు నిండిన తర్వాతే వివాహాలు జరిపించాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కిశోర బాలికలు ఆరోగ్యంగా ఉండటానికి నిత్యం ఆకుకూరలు,పోషకాహారం మరియు కోడిగుడ్లను తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా నేటి కాలంలో పిల్లలు సెల్ ఫోన్లకు బానిసలవుతుండటంపై అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలకు భోజనం తినిపించేటప్పుడు లేదా వారు ఆడుకోవడానికి సెల్ ఫోన్లు ఇవ్వడం వల్ల వారి ఏకాగ్రత లోపించడమే కాకుండా,కంటి చూపు దెబ్బతింటుందని వివరించారు. సెల్ ఫోన్ల ద్వారా సైబర్ నేరగాళ్లు యాప్‌ల లోని ఓటీపీలను హ్యాక్ చేసి బ్యాంకు ఖాతాల్లోని సొమ్మును మాయం చేసే ప్రమాదం ఉందని, అందుకే పిల్లలను ఫోన్లకు దూరంగా ఉంచి వార్తా పత్రికలు, పుస్తకాలు చదివేలా ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు హితవు పలికారు. ఎక్కడైనా బాల కార్మికులు లేదా బాల్య వివాహాలు కనిపిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు కాల్ చేసి సమాచారం అందించాలని,మైనర్లను పనుల్లో పెట్టుకున్న వారిపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. అలాగే యువత డ్రగ్స్ వంటి చెడు వ్యసనాల బారిన పడకుండా గ్రామాల్లో అంగన్వాడీలు, ఆశా వర్కర్లు పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేగొండ సర్పంచ్ వానరాశి మౌనిక అంజి, ఏపీఎం ప్రేమ్ రాజ్, డీపీఎం వేణుగోపాల్, సీసీ లలిత, హెల్త్ సూపర్వైజర్ సుధాతో పాటు పోలీస్, ఆరోగ్య శాఖల సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ/కొత్తపల్లి గోరి**

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉమ్మడి రేగొండ, కొత్తపల్లి గోరి మండల కేంద్రాల్లోని వడ్ల మక్కా కొనుగోలు కేంద్రాలను ఆయన అధికారికంగా ప్రారంభించారు. రేగొండ మండల కేంద్రంతో పాటు సుల్తాన్‌పూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం తూకంలో ఎలాంటి అవకతవకలు జరగకూడదని,ప్రతి బస్తా 40 కిలోల 650 గ్రాముల తూకం ఉండాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కొన్నిచోట్ల 'తరుగు' లేదా 'కట్టింగ్' పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, అలాంటి పనులకు పాల్పడితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులపై పైసా భారం పడకుండా, పూర్తి పారదర్శకతతో కొనుగోళ్లు సాగాలని సూచించారు. ధాన్యం సేకరణలో జాప్యం జరగకుండా సకాలంలో గొనె సంచులను అందుబాటులో ఉంచాలని, కల్లాల వద్ద ధాన్యం పేరుకుపోకుండా వెంటనే లారీలను ఏర్పాటు చేసి మిల్లులకు తరలించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం రైతు పక్షపాతి అని, కొనుగోలు ప్రక్రియలో దళారుల ప్రమేయం లేకుండా చూడాలని ఆయన కోరారు. రైతులు నాణ్యతా ప్రమాణాలను పాటించి,మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణయ్య, రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, రేగొండ సర్పంచ్ వానరాశి మౌనిక అంజి,మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి,సర్పంచులు వీరు నాయక్, రేపాక సర్పంచ్ తిరుపతి, ముఖ్య నాయకులు అట్టెం శంకర్, మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు ఉమ్మడి మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు,వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు.

# బీఆర్ఎస్ బలోపేతమే లక్ష్యం:సమీక్షా సమావేశంలో గండ్ర దంపతులు

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**



ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా హైదరాబాద్‌లోని నానక్రామ్‌గూడలో నిర్వహించిన కీలక సమీక్షా సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి,వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ముఖ్య నాయకులతో కలిసి వారు హాజరయ్యారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలు,ప్రతి గ్రామం, వార్డులో పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంపై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా గండ్ర దంపతులు మాట్లాడుతూ, పార్టీ శ్రేణులు ఐక్యంగా ఉండి ప్రజల పక్షాన పోరాడాలని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల కు అండగా ఉంటూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి అనుచరుడు మాజీ జెడ్పీటీసీ మెడిశెట్టి రాములు కాంగ్రెస్ గూటికి

**- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పిఆహ్వానించిన**
**- టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్**
**- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**పర్వతగిరి, తెలుగు గళం న్యూస్ / ఏప్రిల్ 28 :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు హస్తం గుటికి చేరారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ ) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కెఆర్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు అయుబ్ ఖాన్, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజి జెడ్పిటిసి మేడిశెట్టి రాములు మాట్లాడుతు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషిని చూసి వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్ నాగరాజు సారధ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభివృద్ధి కోసం పనిచేయాలని నిర్ణయించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉప అధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,కరాటే ప్రభాకర్, వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు రవీందర్, చిటుకూరి అశోక్ వర్ధన్నపేట నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం: కాంగ్రెస్ నేతల పిలుపు



**- కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అధ్యక్షతన జరిగిన సమగ్ర శిక్షణ శిబిరంలో పలు కీలక నిర్ణయాలు**
**- గెలుపే లక్ష్యం.. కాంగ్రెస్ శిక్షణ శిబిరంలో వ్యూహాత్మక నిర్ణయాలు**

**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్/ఏప్రిల్ 28**

హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మంగళవారం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అధ్యక్షతన నిర్వహించిన 'సమగ్ర శిక్షణ శిబిరం" కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంతో పాటు, రాహుల్ గాంధీని దేశ ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా పనిచేయాలని టీ-పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్, సెక్రటరీ సచిన్ సావంత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీఎల్‌ఏ నియామకాలు, మండల కమిటీలు, గ్రామ కమిటీలు, జిల్లా కమిటీల ఏర్పాటు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో భారీ స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని నాయకత్వం సూచించింది.అదేవిధంగా పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో కేడర్‌ను చైతన్యవంతం చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసే విధంగా భవిష్యత్తు కార్యాచరణ రూపొందించాలని నాయకత్వం దిశానిర్దేశం చేసింది.కాంగ్రెస్ సేవాదళ్ కు తగిన గుర్తింపుపార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలకు తగిన గుర్తింపు కల్పిస్తామని రాష్ట్ర నాయకత్వం హామీ ఇచ్చింది. రానున్న నామినేటెడ్ పోస్టులతో పాటు స్థానిక సంస్థలు, వివిధ ఎన్నికల్లో సేవాదళ్ నేతలకు ప్రాధాన్యతనిస్తూ అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేసింది. పార్టీ బలోపేతంలో సేవాదళ్ పాత్ర కీలకమని పేర్కొంటూ నాయకులకు, కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిసిసి అధ్యక్షులు మహమ్మద్ హయుబ్, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్, వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, వరంగల్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్, రాష్ట్ర, జిల్లా నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నలుమూలల నుండి వచ్చిన వివిధ జిల్లాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇలాగైతే కంపెనీలు మూసేయాల్సిందే: విమానయాన సంస్థల ఆందోళన



విమాన ఇంధనం ధరలు విపరీతంగా పెరగడం వల్ల భారత విమానయాన సంస్థలు నిర్వహణా భారంతో కుదేలవుతున్నాయి. ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్నాయి. కేంద్రం ఆదుకో ంటే కంపెనీలు మూసివేయడమో, ఆపరేషన్లు నిలిపివేయడమో మినహా మరో మార్గం లేదని అంటున్నాయి. ఎయిర్ ఇండియా, ఇండిగో, స్పైస్‌జెట్ వంటి ప్రధాన విమానాయాన సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఈమేరకు సివిల్ ఏవియేషన్ కార్యదర్శికి తాజాగా లేఖ రాసింది. ఎయిర్‌లైన్స్ ఆపరేషన్లు కొనసాగి ంచాలంటే కేంద్రం తక్షణ ఉపశమన చర్యలు చేపట్టాలని కోరింది.అసాధారణ రీతిలో పెరిగిపోతున్న జెట్ ఇంధనం ధరలతో దేశీయ, అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్ ఆపరేషన్లు అసాధ్యంగా, అస్థిరంగా మారుతున్నాయని ఎఫ్ఐఏ ఆందోళన వ్యక్తం చేసింది. భారత విమానయాన సంస్థలు తీవ్రమైన ఆర్థిక ఒత్తిళ్లకు గురువుతున్నాయని తెలిపింది. తక్షణం ప్రభుత్వం సాయం అందకుంటే కంపె నీలు మూతపడడటం కానీ, ఆపరేషన్లు నిలిపి వేయడం కానీ అనివార్యం కావచ్చని పేర్కొ ంది .రెండు నెలలుగా ఇరాన్ యుద్ధం కొనసా గుతుండటంతో క్రూడాయిల్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీంతో ఏటీఎఫ్‌తో సహా పెట్రోలియం ఉత్పత్తుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. విమానాల విడిభాగాలు, లీజు చెల్లింపులు ఖరీదైనవిగా మారుతున్నాయి. టిక్కెట్ ధరలపై తీవ్రమైన పోటీ కారణంగా లాభాలు కూడా తగ్గుతున్నాయని విమానయాన సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా ఇంధనం ధరల్లో పెరుగుదల ఎయిర్‌లైన్ నెట్‌వర్క్‌ను దెబ్బతీసి, నిర్వహణ తలకుమించిన భారమవుతోందని చెబుతున్నాయి. 'ఎయిర్‌లైన్ ఆపరేషన్లు కొనసాగాలన్నా, సంస్థలు మనుగడ సాగించాలన్నా, ప్రస్తుత పరిస్థితి నుంచి గట్టెక్కాలన్నా ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకోవాలి. అర్థవంతమైన ఆర్థిక సాయం ప్రకటించాలి' అని సివిల్ ఏవియేషన్ సెక్రటరీకి రాసిన లేఖలో ఎఫ్ఐఏ కోరింది.

## భారతదేశ యువకుడిగా దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలనే సంకల్పంతో - బి మోతి కుమార్







**ఖమ్మం :** వి ఎం బంజర పెనుబల్లి మండలం, ఖమ్మం జిల్లా ప్రారంభించిన మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ (5,364 మీటర్లు) ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేశాడు.ఇండియా నుంచి నేపాల్‌లోని ఖాట్మండు విమానాశ్రయం ద్వారా లుక్ల వరకు చేరుకుని, అక్కడి నుంచి తీవ్ర చలి, ఆక్సిజన్ కొరత, ప్రమాదకరమైన పర్వత మార్గాల్లో ఎదురైన ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ మొత్తం 53 కిలోమీటర్ల ట్రెక్కింగ్‌ను 26 గంటల 9 నిమిషాల 47 సెకండ్లలో పూర్తి చేయడం జరిగింది.ఈ ప్రయాణంలో తన ప్రధాన లక్ష్యం ---

భారత జాతీయ పతాకాన్ని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వద్ద గర్వంగా ఎగురవేసి దేశ గౌరవాన్ని నిలబెట్టడం. సాధారణ కుటుంబం నుంచి వచ్చి, ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ఈ స్థాయికి చేరుకోవడం తనకు ఎంతో గర్వంగా ఉందని తెలిపారు . ఈ విజయం తన వ్యక్తిగత సాధన మాత్రమే కాదు, దేశ యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని నమ్ముతున్నారు.

త్వరలోనే ప్రపంచంలోనే అత్యున్నత శిఖరమైన మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించి భారత త్రివర్ణ పతాకాన్ని మరింత ఎత్తులో ఎగురవేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

ఈ స్థాయికి తీసుకువచ్చిన తన కుటుంబ సభ్యులు, స్నేహితులు, మార్గదర్శకులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు.జై హింద్ బి. మోతి కుమార్వి.ఎం. బంజర, పెనుబల్లి మండలం, ఖమ్మం జిల్లా

## గుర్వాయగూడెం శివార్లలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల మెరుపుదాడి



**ఉమ్మడి ఖమ్మం :**10 మంది అరెస్ట్,09 మంది పరారీ రూ.42460/- నగదు స్వాధీనం . భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలోని గుర్వాయగూడెం శివార్లలో అక్రమంగా నడుస్తున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపుదాడి చేశారు.

విశ్వసనీయ సమాచారం మేరకు చంద్రుగొండ పోలీసు స్టేషన్ పరిధిలోని గుర్వాయగూడెం అటవీ ప్రాంతంలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు అకస్మాత్తుగా దాడి చేయగా, అక్కడ పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకోగా,09 మంది పారిపోయినట్లు ఇన్స్పెక్టర్ రమాకాంత్ తెలిపారు.ఈ దాడిలో రూ.42460/- ల రూపాయల నగదుతో పాటు 09 సెల్ఫోన్లను,07 బైకులను స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన వారిని చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో అక్రమ కార్యకలాపాలపై పోలీసులు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ తెలిపారు. అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో పోలీసుల చొరవను స్థానికులు అభినందించారు.చంద్రుగొండ పోలీసులు పేకాటలో పట్టుబడిన నిందితులపై కేసు నమోదు చేసారు.

## జేబులో ఉల్లిపాయ పెట్టుకుంటే వడదెబ్బ తగలదా ఇందులో నిజమెంత



'జేబులో ఉల్లిపాయ పెట్టుకోండి.. వడదెబ్బ తగలదు' అంటూ కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఇచ్చిన సలహా ఇటీవల చర్చనీయాంశమైంది. తాను కూడా ఇదే చిట్కా పాటిస్తానని చెబుతూ, తన జేబులో ఉంచుకున్న ఉల్లిపాయను చూపించడంతో ఈ విషయంపై ప్రజల్లో ఆసక్తి పెరిగింది. అయితే నిజంగా జేబులో ఉల్లిపాయ పెట్టుకుంటే వడదెబ్బ నుంచి రక్షణ లభిస్తుందా? అనే సందేహం చాలా మందిలో కలుగుతోంది. ఈ అంశంపై ఆరోగ్య నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..నిపుణుల అభిప్రాయం ప్రకారం, జేబులో ఉల్లిపాయ పెట్టుకోవడం వల్ల వడదెబ్బ నుంచి రక్షణ లభిస్తుందనే విషయానికి శాస్త్రీయ ఆధారాలు లేవు. పూర్వం కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో వేసవిలో ఉల్లిపాయను ఎక్కువగా తినేవారు. ఈ అనుభవం ఆధారంగా 'ఉల్లిపాయ వడదెబ్బను తగ్గిస్తుంది' అనే నమ్మకం ఏర్పడింది. అది తర్వాత 'జేబులో పెట్టుకుంటే కూడా ప్రయోజనం ఉంటుంది' అనే అపోహగా మారింది. అయితే, ఉల్లిపాయలో కొన్ని సహజ గుణాలు ఉన్నాయనేది నిజం. ముఖ్యంగా ఉల్లిపాయను ఆహారంగా తీసుకుంటే శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. దాంతో కొంతవరకు శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడవచ్చు.

# రోజ్‌మేరీ వల్ల ఉపయోగాలెన్నో - బొద్దింకలు పారిపోతాయట!

వంటలకు కమ్మని సువాసన, అమోఘమైన రుచిని అందించే ఆకుకూరలనగానే పుదీనా, కొత్తిమీర, మెంతి ఇవే గుర్తొస్తాయి. అయితే, రోజ్?మేరీలో కూడా ఈ గుణాలన్నీ ఉన్నాయంటున్నారు నిపుణులు. అందుకే, కొంతమంది ఈ మొక్క ఆకుల్ని కొత్తిమీరకు బదులుగా వాడుతుంటారని తెలియజేస్తున్నారు. అందుకే, ఇది కిచెన్ గార్డెన్?లోనూ ఓ భాగమైందట. అయితే, ఇలా వంటకాలకు రుచిని అందించడమే కాదు, దీనివల్ల ఇంట్లో, పెరట్లో బోలెడన్ని ఉపయోగాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!చీడపీడల నివారణ : బాల్కనీ, పెరట్లో పెంచే కాయగూర మొక్కలకు చీడపీడల బెడద ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యను దూరం చేసుకోవాలంటే ఈ మొక్కలకు దగ్గర్లో రోజ్‌మేరీ మొక్కని నాటాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఎందుకంటే, ఈ మొక్క వాసన మనకు పరిమళ భరితంగా అనిపిస్తుందట. కానీ, చీడపీడలకు కారణమయ్యే క్రిములు, పురుగులు ఈ వాసనను భరించలేవని అంటున్నారు. అందుకే, కాయగూరల మొక్కలకు దగ్గర్లో అక్కడక్కడా వీటిని నాటడం వల్ల మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు.



వార్డ్‌రోబ్ మూలల్లో : వార్డ్?రోబ్స్?లో చేరిన సిల్వర్ ఫిష్ వంటి చిన్నచిన్న పురుగులను తరిమికొట్టడంలోనూ రోజ్?మేరీ చక్కగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం ఎండిపోయిన రోజ్‌మేరీ ఆకుల్ని వార్డ్?రోబ్ మూలల్లో ఉంచడం మేలని సూచిస్తున్నారు.తేనెతో నిగనిగలాడే చర్మం - తాజాదనంతో పాటు మొటిమలు, మచ్చలు మాయం?క్రిమి సంహారిణిగా : రోజ్?మేరీలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు అధికంగా ఉంటాయి. కొద్దిగా వైట్? వినెగర్?లో కొన్ని నిమ్మతొక్కలు, కొన్ని రోజ్?మేరీ ఆకుల్ని వేసి కాసేపు మరిగించాలి. ఈ మిశ్రమాన్ని చల్లారాక స్ప్రే బాటిల్?లో పోసుకోవాలని చెబుతున్నారు. ఇది సహజసిద్ధమైన క్రిమి సంహారిణిగా పనిచేస్తుందని పేర్కొంటున్నారు. దీంతో ఆయా ఉపరితలాల్ని శుభ్రం చేసుకోవచ్చని తెలియజేస్తున్నారు. కావాలంటే సువాసన కోసం ఇందులో కొన్ని చుక్కల ఏదైనా అత్యవసర నూనె కూడా కలుపుకోవచ్చని వివరిస్తున్నారు.

బొద్దింకలు పారిపోతాయి : చాలామంది ఇళ్లలో బొద్దింకల బెడద ఎక్కువగా ఉంటుంది. దీని నుంచి విముక్తి పొందాలంటే ఎండబెట్టిన రోజ్?మేరీ ఆకుల్ని ఇంట్లో అక్కడక్కడా ఉంచాలంటున్నారు. దీనివల్ల మంచి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు.

అలంకరణ కోసం : పండగలు, ప్రత్యేక సందర్భాల్లో ఇంటి అలంకరణ కోసం కూడా రోజ్?మేరీ ఆకుల్ని ఉపయోగించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పూలతో కలిపి ఇంటి గుమ్మాలు, పూజా మండపాన్ని డెకరేట్ చేసుకోవచ్చని అంటున్నారు.ఇల్లంతా పరిమళ భరితంగా : నీళ్లు, నిమ్మరసం, రోజ్?మేరీ ఆకులు.. ఈ మూడింటినీ కొద్ది మోతాదుల్లో తీసుకొని కాసేపు సందర్భాల్లో ఇంటి అలంకరణ కోసం కూడా మరిగించుకోవాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వెలువడే వాయువుల వల్ల ఇల్లంతా పరిమళ భరితంగా మారుతుందని చెబుతున్నారు. ఇలా ఇంటిని సువాసన భరితం చేయడంలోనూ రోజ్?మేరీ కీలక పాత్ర పోషిస్తుందని వివరిస్తున్నారు.

పర్యావరణ హితంగా : రోజ్?మేరీ ఆకుల్ని ఎండబెట్టి పొడిచేసి రూపొందించే హెర్బల్ శాషేలు, ఎండిన ఆకులు నింపిన గాజు జార్స్ మొదలైన వాటిని బహుమతులుగా కూడా అందించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రయత్నం పర్యావరణ హితంగానూ ఉంటుందని అంటున్నారు.

# వేసవిలో స్వామికి చల్లని సేవ- గోవిందరాజస్వామి బుగ్గోత్సవాల వెనుక అసలు రహస్యం!

దాదాపు వెయ్యేళ్లకు పైగా చరిత్ర కలిగిన శ్రీ గోవిందరాజస్వామి ఆలయం తిరుపతి నగరం ఏర్పడక ముందు నుంచే ఉన్నట్లు ఆలయ చరిత్ర చెబుతోంది. ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో వేసవి తాపం నుంచి స్వామికి ఉపశమనం కలిగించేందుకు ఆలయంలో బుగ్గోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ! ఈ ఏడాది ఏప్రిల్ 28 నుంచి మూడు రోజులపాటు తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో బుగ్గోత్సవాలు జరగనున్న నేపథ్యంలో అసలు బుగ్గోత్సవాలు అంటే ఏమిటి? వాటిని ఎలా నిర్వహిస్తారు? గోవిందరాజ స్వామి ఆలయ వి ఏమిటి? అనే అంశాలు ఈ కథనంలో చూద్దాం.



**ఎవరీ గోవిందరాజస్వామి?**

వేంకటాచల మహత్యంలో వివరించిన ప్రకారం గోవిందరాజ స్వామి తిరుమల శ్రీనివాసునికి అన్నగా భావిస్తారు. కొండమీద వడ్డీ కాసులు కొలవడంలో అలిసిపోయి ఇక్కడ విశ్రాంతి తీసుకుంటున్నారని చెబుతారు. అందుకు నిదర్శనంగా స్వామివారు ధాన్యాన్ని కొలిచే కుంచాన్ని తన తల క్రింద పెట్టుకుని శయన ముద్రలో దర్శనమిస్తాడు. గోవిందరాజ స్వామి ఆలయాలు ఏడాదికోసారి జరిగే బుగ్గోత్సవాలు స్వామివారికి జరిగే విశేష ఉత్సవాల్లో ప్రధానమైనవి. ఆ విశేషాలు ఇప్పుడు చూద్దాం.

**బుగ్గోత్సవాలు ఎప్పటి నుంచి?**

ప్రతి సంవత్సరం తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో వైశాఖ శుద్ధ ద్వాదశి నుంచి చతుర్దశి వరకు మూడు రోజుల పాటు బుగ్గోత్సవాలు జరుపుతారు. ఈ ఏడాది ఏప్రిల్ 28 నుంచి 30 వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా బుగ్గోత్సవాలు అంటే ఏమిటో తెలుసుకుందాం.

**బుగ్గోత్సవాలు అంటే?**

తిరుపతిలోని చారిత్రాత్మక శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో బుగ్గోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఇది స్వామివారికి జరిగే విశేష ఉత్సవాల్లో ఒకటి. 2026 ఏప్రిల్ 28 నుంచి 30వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ బుగ్గోత్సవాలు జరగనున్నాయి. శ్రీ గోవిందరాజ స్వామికి, ఉభయ దేవేరులకు వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగించడానికి ఉద్దేశించి చేపట్టిన ఈ ప్రత్యేక ఉత్సవాలు ఆలయ మహాద్వారానికి ఎదురుగా ఉన్న బుగ్గ పుష్కరిణి వద్ద జరుగుతాయి. గోవిందరాజస్వామి ఆలయ పుష్కరిణికి 'బుగ్గ' అని పేరు. పూర్వం నీటి చెలమలను, నీటి గుంతలను, నీటి బుగ్గలు అని వ్యవహరించే వారు. గోవిందరాజస్వామి పవిత్ర ఎఅయిన 'బుగ్గ' వద్ద జరిగే ఉత్సవాలు కాబట్టి ఈ ఉత్సవాలకు బుగ్గోత్సవాలని పేరు వచ్చింది.

**బుగ్గోత్సవాలు ఎలా నిర్వహిస్తారు?**

తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో బుగ్గ పుష్కరిణి వద్ద మూడు రోజుల పాటు జరిగే ఈ పవిత్ర ఉత్సవాల్లో ప్రతిరోజూ మధ్యాహ్నం 2 గంటలకు ఆలయ మహా ద్వారానికి ఎదురుగా ఉన్న బుగ్గ పుష్కరిణి వద్దకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి వారిని వేంచేపు చేస్తారు. అనంతరం పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**విశేష సేవలు**

రోజూ మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం, సమర్పణ, ఆస్థానం కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 నుంచి 6 గంటల వరకు ఉభయ నాంచారులతో కలిసి స్వామివారి ఉంజల్ సేవ నిర్వహిస్తారు. అనంతరం బుగ్గ పుష్కరిణి వద్ద భక్తులకు ఉభయ దేవేరులతో కొలువైన స్వామి వారి దర్శన భాగ్యం కల్పిస్తారు. తదనంతరం సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్ద ఆస్థానం కార్యక్రమం నిర్వహించనున్నారు.

**బుగ్గోత్సవం అంటే ఏమిటి?**

సాధారణంగా బుగ్గోత్సవం అంటే వసంత రుతువులో లేదా వేసవికాలంలో స్వామివారికి చలువ పందిళ్లలో, నీటి కొలనుల వద్ద జరిపే ఉత్సవం. ఈ ఉత్సవం స్వామివారికి వేడి నుంచి ఉపశమనం కలిగించడానికి, భక్తులకు కనువిందు చేయడానికి నిర్వహిస్తారు. ఈ సమయంలో ఆలయంలో ఇతర వాహన సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా జరుగుతాయి. శ్రీ గోవిందరాజ స్వామి ఆలయంలో జరిగే ఈ బుగ్గోత్సవాలను తిలకించడం వలన సకల శుభాలు చేకూరుతాయని విశ్వాసం. ఈ వేసవిలో గోవిందరాజ స్వామి బుగ్గోత్సవాలను మనం కూడా వీక్షించి స్వామి అనుగ్రహానికి పాత్రులమవుదాం.

**ఓం శ్రీ గోవిందరాజ స్వామినే నమః!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే.

# గ్రీన్ హైడ్రోజన్ రంగంలో రాబోయే ఐదేళ్లలో 6 లక్షల ఉద్యోగాలు - కోర్సులు ఇవే



ప్రత్యామ్నాయ ఇంధన వనరుల అన్వేషణ నూతన రంగాలనూ, సరికొత్త కెరియర్లను సైతం సృష్టిస్తోంది. అందులో గ్రీన్ హైడ్రోజన్(హరిత ఇంధనం) ఎనర్జీ ఒకటి. మరో ఐదేళ్లలో ఈ రంగంలో భారీ సంఖ్యలో 6 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. కొన్ని బ్రాంచీల్లో ఇంజినీరింగ్, డిప్లొమా, ఐటీఐ చదువు పూర్తి చేసిన అభ్యర్థులు ఇందులో రాణించగలిగే అవకాశం ఉంది.ఎలాంటి ఉద్యోగాలు : భారత దేశంలో ఇప్పటికీ కూడా హైడ్రోజన్ ఎనర్జీ రంగం ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. అందువల్ల పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డీ)కి చాలా అద్భుతమైన అవకాశాలున్నాయి. టెక్నాలజీ కోర్సులతో పాటు రిసెర్చ్‌పై ఆసక్తి ఉన్న యువతను ఈ రంగంలోని సంస్థలు ప్రోత్సహిస్తున్నాయి. హైడ్రోజన్ ఎనర్జీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాలు మాత్రం ఉత్పత్తి చేయడానికి అధిక వ్యయం. అందువల్ల దీన్ని వినియోగించడానికి చాలా మంది వెనకాడుతున్నారు. పెద్ద సంస్థలు ఒక పక్క హైడ్రోజన్ ఎనర్జీని ప్రోడక్షన్ చేస్తున్నా ఉత్పత్తి వ్యయం తగ్గించేందుకు రకరకాల పరిశోధనలపై దృష్టి పెట్టాయి. ఎలక్ట్రాలసిస్ ప్రక్రియను సులభతరం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. ఈ తరహా పరిశోధనలపై ఆసక్తి ఉన్నవారు ఇందులో ఉన్నత స్థాయిలో రాణించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.ఇంజినీరింగ్, టెక్నికల్ విద్యార్హతలు ఉన్నవారు హైడ్రోజన్ ప్రొడక్షన్ ఇంజినీర్లు, సేఫ్టీ ఇంజినీర్, ప్రాజెక్ట్ మేనేజర్, రెన్యువబుల్ ఎనర్జీ కన్సల్టెంట్స్, ఎలక్ట్రోలైజర్ స్పెషలిస్ట్, ప్రాసెస్ ఇంజినీర్, బిజినెస్ డెవలప్‌మెంట్ స్పెషలిస్టుగా స్థిరపడొచ్చు. ఉత్పత్తి పరంగా కార్యకలాపాల్లో నిర్వహణ సిబ్బంది, రవాణా ఏర్పాట్ల పర్యవేక్షణకు పెద్ద సంఖ్యలో మ్యాన్?పవర్? అవసరం పడనుంది.

ఏ కోర్సులు చేస్తే మేలు? : కెమికల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజినీరింగ్‌లో సబ్జెక్టు పరంగా బలంగా ఉన్నవారికి వేర్వేరు డిపార్ట్?మెంట్‌లలో అవకాశం కల్పిస్తున్నారు. ప్రాథమికంగా ఈ బ్రాంచీల్లో ఇంజినీరింగ్ చేసి హైడ్రోజన్ ఎనర్జీ రంగంలోకి ప్రవేశించేందుకు అదనపు అర్హతలను కూడా కావాలనుకుంటున్న వారికి సర్టిఫికెట్, పీజీ డిప్లొమా కోర్సులు వివిధ ప్లాట్‌ఫాంలలో అందుబాటులో ఉన్నాయి.ఐఐటీ ముంబయి : హైడ్రోజన్ ఎనర్జీలో కీలకమైన ఉత్పత్తి, రవాణా, భద్రత, నిల్వ, అనే నాలుగు విభాగాలపై అవగాహన కల్పించేలా నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ టెక్నాలజీ ఎన్‌హ్యాన్స్‌మెంట్ లెర్నింగ్ (ఎన్‌పీటీఈఎల్) ఆధ్వర్యంలో స్వయం వేదికగా ఐఐటీ ముంబయి సంస్థ ఆన్‌లైన్ కోర్సును తెచ్చింది మరికొన్ని ఐఐటీల్లోనూ ఈ తరహా కోర్సులు చేసే అవకాశం ఉంది.

ఐఐటీ చెన్నై : పెట్రోలియం ఇంజినీరింగ్ అండ్ హైడ్రోజన్ ఎనర్జీలో పీజీ డిప్లొమా కోర్సును ఐఐటీ చెన్నై అందిస్తోంది.కావాల్సిన నైపుణ్యాలు : గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ రంగంలో మంచి అవకాశాలను అందుకోవాలంటే ఎలక్ట్రాలసిస్ ప్రక్రియ సహా కెమికల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో ఏదైనా ఒకదానిలో మంచి పట్టు ఉండాలి. దీనితో పాటు సాలిడ్ ఆక్సైడ్ ఎలక్ట్రోలైజర్ సెల్ టెక్నాలజీ, ప్రోటాన్ ఎక్స్ఛేంజ్ మెంబరెన్స్, ఆల్కలైన్ నేర్చుకోవాలి.

హైడ్రోజన్ కంప్రెషన్, నిల్వ, రవాణా,హైడ్రోజన్ ఎనర్జీని ప్రోడక్షన్ చేస్తున్నా ఉత్పత్తి వ్యయం తగ్గించేందుకు రకరకాల పరిశోధనలపై దృష్టి పెట్టాయి. ఎలక్ట్రాలసిస్ ప్రక్రియను సులభతరం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. ఈ తరహా ఇంధన సెల్ టెక్నాలజీపై స్కిల్స్ కావాలి.హైడ్రోజన్ ప్లాంట్లు, పైప్ లైన్లు, రీఫ్యూయలింగ్ స్టేషన్లను డిజైనింగ్ చేయగల కెపాసిటీ పెంచుకోవాలి. హైడ్రోజన్ లీకేజీని నివారించేందుకు మెటీరియల్ సైన్సెస్‌పై అడ్వాన్స్?గా అవగాహన ఉండాలి.క్యాడ్ (సీఏడీ) వినియోగం సిమ్యులేషన్ టూల్స్, ప్రాసెస్ ఆటోమేషన్ టెక్నాలజీ నేర్చుకుని ఉండాలి.

"ప్రభుత్వం గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ రంగంపై దశలవారీగా మరో ఐదేళ్లలో భారీ ఎత్తున 8 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతోంది. 2030 నాటికి ఏడాదికి 50 ల. టెక్నాలజీ కోర్సులతో పాటు రిసెర్చ్?పై ఆసక్తి ఉన్న యువతను ఈ రంగంలోని సంస్థలు ప్రోత్సహిస్తున్నాయి. హైడ్రోజన్ ఎనర్జీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాలు మాత్రం ఉత్పత్తి చేయడానికి అధిక వ్యయం. అందువల్ల దీన్ని వినియోగించడానికి చాలా మంది వెనకాడుతున్నారు. పెద్ద సంస్థలు ఒక పక్క హైడ్రోజన్ ఎనర్జీని ప్రోడక్షన్ చేస్తున్నా ఉత్పత్తి వ్యయం తగ్గించేందుకు రకరకాల పరిశోధనలపై దృష్టి పెట్టాయి. ఎలక్ట్రాలసిస్ ప్రక్రియను సులభతరం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. ఈ తరహా పరిశోధనలపై ఆసక్తి ఉన్నవారు ఇందులో ఉన్నత స్థాయిలో రాణించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇంజినీరింగ్, టెక్నికల్ విద్యార్హతలు ఉన్నవారు హైడ్రోజన్ ప్రొడక్షన్ ఇంజినీర్లు, సేఫ్టీ ఇంజినీర్, ప్రాజెక్ట్ మేనేజర్, రెన్యువబుల్ ఎనర్జీ కన్సల్టెంట్స్, ఎలక్ట్రోక్షల మెట్రిక్ టన్నుల హైడ్రోజన్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నందున దాదాపు ఊహించని స్థాయిలో 6 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. శిలాజ ఇంధనానికి ప్రత్యామ్నాయంగా హైడ్రోజన్ ఎనర్జీకి క్రమాంగా డిమాండ్ పెరుగుతోంది. అందువల్ల ఈ రంగంలోకి ప్రవేశించే యువత భవిష్యత్తుకు ఆర్థిక మాంద్యాలు ఏ మాత్రం అడ్డురావు" – యస్.వి. సురేష్, సంపాదకులు, ఉద్యోగ సోపానం

# వేదాల ప్రతిరూపంగా వెలసిన పవిత్ర ప్రదక్షిణ మార్గాల పూర్తి వివరాలు!?



కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు వెలసిన తిరుమల భూలోక వైకుంఠంగా ఖ్యాతి చెందింది. శ్రీనివాసుడు అర్చావతారంగా వెలసి ఉన్న గర్భాలయాన్ని ఆనంద నిలయం అని అంటారు. శ్రీనివాసుని ఆలయం చుట్టూతా ఉన్న నాలుగు వీధులను పవిత్ర మాడ వీధులని అంటారు. శ్రీవారికి ప్రతిరోజూ జరిగే ఉంజల్ సేవ, బ్రహ్మోత్సవాలు మొదలుకుని ఇతర సేవల్లో మలయప్పస్వామి తన ఉభయ దేవేరులతో కలిసి ఈ మాడ వీధుల్లోనే ఊరేగుతాడు. పరమ పవిత్రమైన ఈ మాడ వీధుల్లో భక్తులు మొదలుకుని, అర్చకులతో సహా ఎవరూ పాదరక్షలు ధరించరు. ఇది ఆలయ సంప్రదాయం. అసలు ఇంతకూ ఈ మాడ వీధులకు అంతటి పవిత్రత ఎలా వచ్చింది? మాడ వీధుల చరిత్ర ఏమిటో ఈ కథనంలో తెలుసుకుందాం.

### మాడ వీధులనే పేరు ఇలా వచ్చింది?

తమిళంలో ఆలయానికి చుట్టూ అర్చకులు నివసించే ఇళ్లు ఉన్న వీధులను పవిత్రంగా భావించి 'మాడాం' అని పిలుస్తారు. ద్రవిడ సంప్రదాయం అధికంగా ఉన్న తిరుమలలో ఈ 'మాడాం' అనే పదం కాలక్రమేణా మాడవీధులుగా మారింది.

### మాడ వీధుల చరిత్ర

ఒకప్పుడు ఆలయం చుట్టూ స్వామి వారు వాహనంలో ఊరేగటానికి గాను సరియైన వీధులుండేవి కావు. అంచేత బ్రహ్మోత్సవాల సమయంలో ధ్వజారోహణ ఇక్కడ చేసినా మిగతా కార్యక్రమాలు, ఊరేగింపులు తిరుచానూరులో జరిపేవారు. భగవద్ శ్రీ రామానుజుల వారు దేవాలయం చుట్టూ వీధులను ఏర్పరచి స్వామి వారు ఆ వీధుల్లో ఊరేగేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. తదనంతరం తితిదే మాస్టర్ ప్లాన్?లో భాగంగా వీధుల్ని మరింత వెడల్పు చేసి సుందరంగా తీర్చిదిద్దారు. ఇవే ప్రస్తుతం మనం తిరుమల ఆలయం చుట్టూ చూస్తున్న పవిత్ర మాడ వీధులు.

### వేదాలే వీధులుగా

తిరుమల ఆలయం చుట్టూ ఉన్న నాలుగు మాడ వీధులను నాలుగు వేదాలకు ప్రతీకలుగా భావిస్తారు. హిందూ సంప్రదాయం ప్రకారం వేదాలు ఎంత పవిత్రమో ఈ మాడ వీధులు కూడా అంతే పవిత్రం. నాలుగు మాడ వీధుల గురించి వివరంగా తెలుసుకుందాం.

### తూర్పు మాడ వీధి

శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్నదే తూర్పు మాడ వీధి. శ్రీవారి ఆలయం ముందు నుంచి పుష్కరిణి వరకుండే వీధిని తూర్పు మాడ వీధి అంటారు. ఒకప్పుడు పుష్కరిణి గట్టు పైన కూడా ఇళ్లుండేవి. ఈ వీధిలోనే శ్రీవారి కొయ్య రథం ఉండేది. శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉండే వీధిని సన్నిధి వీధి అంటారు. ఒకప్పుడు సన్నిధి వీధి, వేయికాళ్ల మండపం ఉండేవి. సన్నిధి వీధికి ఇరు ప్రక్కలా అంగళ్లు ఉండేవి. ఈ వీధికి ప్రారంభంలో గొల్ల మండపం, చివరలో బేడి ఆంజనేయస్వామి గుడి ఉండేవి. క్రీ.శ. 1464 నాటి శాసనం ప్రకారం ఎర్రకంప దేవకుమారుడు సాళువ మల్లయ్య దేవ మహారాయ వెయ్యి కాళ్ల మండపం కట్టించారు. ఆలయ విస్తరణలో టీటీడీ వారి మాస్టర్ ప్లాన్?లో భాగంగా కళా నైపుణ్యం గల చారిత్రాత్మక కట్టడం వెయ్యి కాళ్ల మండపం తొలగించడం జరిగింది.

### పడమర మాడ వీధి

శ్రీవారి ఆలయానికి వెనక వైపున ఉన్నదే పడమరమాడ వీధి. ఈ పడమర మాడ వీధిలోనే ఒకప్పుడు ఎన్నో మఠాలు, సత్రాలు ఉండేవి. ప్రస్తుతం తిరుమల చిన జీయర్ స్వామి మఠం, కర్ణాటక కల్యాణ మండపం, వసంత మండపం ఉన్నాయి. పడమర మాడ వీధి ప్రారంభంలోనే అనంతాళ్వారు తోట ఉంది.

### ఉత్తరమాడ వీధి

శ్రీవారి ఆలయానికి ఎడమ వైపు ఉన్నదే ఉత్తరమాడ వీధి. ఇక్కడే శ్రీవారి పుష్కరిణికి పడమటి వైపున పాత పుష్కరిణి ఉండేది. విజయనగర రాజుల పాలన కాలంలో అచ్యుతరాయలు 16వ శతాబ్దంలో ఈ పుష్కరిణిని మళ్లీ తవ్వించి 'అచ్యుతరాయ కోనేరు' అని పేరు మార్చాడని చెబుతారు. కొందరు ఆ పేరుతో మరో కోనేరు తవ్వించాడంటారు. ఏది ఏమైనా ఇది శ్రీవారి పుష్కరిణి గానే ప్రసిద్ధి గాంచింది. ఉత్తరమాడ వీధిలో ఉత్తరాది వారి మఠం, తిరుమల నంబి తోళపు కైంకర్య నిలయం, అహోబిల మఠం శ్రీ వైఖానస అర్చక నిలయం ఈ వీధిలోనే ఉన్నాయి. స్వామి పుష్కరిణి ఈ వీధిలోనే ఉంది. శ్రీవారి ఆలయానికి ఉత్తర దిశలో వరాహ స్వామి ఆలయం ఉంది. శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులు ముందుగా వరాహస్వామిని దర్శించిన తర్వాతనే శ్రీవారి దర్శనానికి వెళ్లడం ఆలయ సంప్రదాయం.

### శ్రీవారిని సేవించిన మహాభక్తుల నివాసాలు ఇక్కడే!

ఒకప్పుడు ఈ వీధిలోనే తాళ్లపాకవారి ఇల్లు ఉండేది. తరిగొండ వెంగమాంబ మొదట్లో ఇదే వీధిలో గల ఇంటిలో నివసించేది. ఆమె సమాధి తరిగొండ బృందావనం ఇదే వీధిలో అర్చకుల నివాస సముదాయం వెనక వైపుగా ఉంది. ఒకప్పుడు రాజులు విడిది చేసే అంతఃపురం కూడా ఈ వీధిలోనే ఉండేదని చెబుతారు. ఉత్తరమాడ వీధిలోనే పుష్కరిణి ఒడ్డున శ్రీ వ్యాసరాజ అహన్నిక మంటపం, ఆంజనేయ స్వామి సన్నిధి, శ్రీ విఖనస మహర్షి సన్నిధి ఉన్నాయి. వాటి కెదురుగా శ్రీ రాధాకృష్ణ దేవాలయం, శ్రీ హయగ్రీవ మందిరం కూడా ఇక్కడే కలవు.మహా ప్రదక్షిణం

ఆనంద నిలయం చుట్టూ ఉన్న ఈ నాలుగు మాడ వీధుల్లో చేసే ప్రదక్షిణకి మహా ప్రదక్షిణం అని పేరు. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వెళ్లి ఏ కారణం చేతనైన శ్రీవారి దర్శనభాగ్యం కలగక పోతే ఈ మాడ వీధులలో మూడు సార్లు ప్రదక్షిణ చేస్తే శ్రీవారిని దర్శించినట్లే అని ఆగమ

తెలుగు గళం
సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక
బుధవారం, ఏప్రిల్ 29 2026



## సింధు ఫ్లాప్.. ఉబెర్ కప్ నుంచి భారత బృందం ఔట్..



ఎన్నో ఆశలతో డెన్మార్క్‌కు వెళ్లిన భారత బృందం ఉబెర్ కప్ నుంచి నిష్క్రమించింది. ఒలింపిక్ విజేత పీవీ సింధు (గ్రాం ాాఊఅస్త్రబ) ఓటమితో టీమిండియా అనూహ్యంగా ఇంటిదారి పట్టింది. గ్రూప్ ఏ మ్యాచ్‌లో చైనా షట్లర్ వాంగ్ ఝియూ ధాటికి సింధు చేతులెత్తేసింది. డబుల్స్‌లో ప్రియా కొంజెంగ్బమ్ -- శృతి మిశ్రా ద్వయాన్ని చైనా జంట లీ షెంగ్ షూ టాన్ నింగ్ చిత్తు చేసింది. ఇషారాణి బరౌహ్, దేవికా సిహగ్ ఓటమితో భారత జట్టు టోర్నీ నుంచి వైదొలిగింది.

మహిళా షట్లర్ల వైఫల్యంతో ఉబెర్ కప్ నుంచి ఇంటిదారి పట్టింది. తొలుత సింగిల్స్‌లో పీవీ సింధు పోరాడినా చైనా గోడను దాటలేకపోయింది. మ్యాచ్ ఆరంభంలో 4-7తో వాంగ్ ఝియూ జోరుతో వెనకబడిన సింధు దూకుడుగా ఆడి 9-9తో స్కోర్ సమం చేసిం నెట్ వద్ద బలమైన షాట్లు ఆడుతూ.. వరసగా ఐదు పాయింట్ గెలిచి 11-9తో పైచేయి సాధించింది.కానీ, స్కోర్లు 16-16 ఉన్నప్పుడు తెలివిగా ఆడిన చైనా షట్లర్ 21-16తో సెట్‌ను గెలుచుకుంది. రెండో సెట్‌లో పుంజుకున్న సింధు ప్రత్యర్థికి అవకాశమివ్వకుండా 21-19తో విజయం సాధించింది. కానీ, నిర్ణయాత్మక మూడో సెట్‌లో వాంగ్ నుంచి తీవ్ర పోటీ ఎదురైంది.

## ఐపీఎల్ ప్లేఆఫ్ రేసులో ఈ నలుగురు ఎవరికి ఛాన్స్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్లే ఆఫ్స్ రేసు అప్పుడే మొదలైపోయింది. ఇప్పటికే పూర్తయిన మ్యాచ్ లు, వాటిలో ఆయా జట్లు సాధించిన పాయింట్ల ఆధారంగా ప్లే ఆఫ్స్ రేసుపై స్పష్టత వస్తోంది. అలాగే టోర్నీ నుంచి నిష్క్రమించే జట్లపైనా క్లారిటీ వస్తోంది. ఈ నేపథ్యంలో మార్కెట్ అంచనాలు, ఇతర అంశాల ఆధారంగా ప్లే ఆఫ్ కు అర్హత సాధించే అవకాశం ఉన్న జట్లు ఏంటో, మిగతా జట్ల అవకాశాలు ఏంటో ఓసారి చూద్దాం..ఏప్రిల్ చివరి నాటికి చూస్తే ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ రేసు తీవ్రమవుతోంది. మార్కెట్ డేటా, నిపుణుల విశ్లేషణల ఆధారంగా చూస్తేపంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రస్తుతం ప్లేఆఫ్ స్థానాన్ని దక్కించుకోవడానికి ఎక్కువ అవకాశాలను కలిగి ఉన్నాయి. ఆ తర్వాత స్థానాల్లో సన్ రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ జట్లు ఉన్నాయి. ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఆరంభంలో వెనుకబడ్డా.. ఇప్పుడు కాస్త కోలుకున్నాయి. ఇందులో ముంబైకి ప్లే ఆఫ్ అవకాశం ఉన్నట్లు మార్కెట్ విశ్లేషణలు చెప్తు న్నాయి.

ఐపీఎల్ 2026లో 10 జట్లు మొత్తం 74 మ్యాచ్‌లు ఆడనున్నాయి. ప్రతి జట్టు 14 లీగ్-దశ మ్యాచ్‌లలో (మొత్తం 70) పోటీపడుతున్నాయి. ఛాంపియన్‌ను నిర్ణయించడానికి 4 ప్లేఆఫ్ మ్యాచ్‌లు జరుగుతాయి. లీగ్ దశ తర్వాత అగ్రస్థానంలో నిలిచిన 4 జట్లు అదనంగా 4 నాకౌట్ గేమ్‌లు ఆడతాయి. ఇవి క్వాలిఫైయర్ 1, ఎలిమినేటర్, క్వాలిఫైయర్ 2, మే 31న జరిగే ఫైనల్. ఇందులో ఏ ఒక్క జట్టు కూడా ఈ 4 గేమ్‌లలోనూ ఆడదు. సాధారణంగా 3-4 జట్లు వీటిలో ఆడతాయి. టోర్నీ ముందుకు సాగే కొద్దీ వీటిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.ప్రస్తుతం ఆర్సీబీ, సన్ రైజర్స్, రాజస్థాన్ రాయల్స్, గుజరాత్, చెన్నై, ఢిల్లీ, కోల్ కతా, లక్నో 8 మ్యాచ్ లు చొప్పున ఆడాయి.



మిగిలిన జట్లు ఏడేసి మ్యాచ్ లు ఆడాయి. టాప్ 4లో ఉన్న జట్లలో పంజాబ్ 7 మ్యాచ్ లే ఆడినా 13 పాయింట్లతో అగ్రస్దానంలో ఉంది. ఆర్సీబీ 8 మ్యాచ్ లు ఆడి ఆరు గెలిచి 12 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. సన్ రైజర్స్ 8 మ్యాచ్ లు అడి ఐదు గెలిచి 10 పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. రాజస్థాన్ రాయల్స్ కూడా 8 మ్యాచ్ లు ఆడి ఐదు మ్యాచ్ లు గెలిచినా రన్ రేట్ కారణంగా నాలుగో స్థానంలో ఉంది. ఈ నాలుగు జట్లకు ప్రస్తుతానికి ప్లేఆఫ్ చేరడానికి మెరుగైన అవకాశాలున్నాయి.

## రెజ్లింగ్ సమాఖ్య నాపై కక్ష కట్టింది.. పునరాగమనానికి అడ్డుపడుతోంది.



పారిస్ ఒలింపిక్స్ అనంతరం రెజ్లింగ్‌కు వీడ్కోలు పలికిన వినేశ్ ఫొగాట్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసింది. రిటైర్మెంట్‌పై యూటర్న్ తీసుకున్న ఆమె... భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) ఉద్దేశపూర్వకంగానే తనను కుస్తీ పోటీల్లో పాల్గొనకుండా అడ్డుపడుతుందని ఆరోపించింది. ఆసియా క్రీడల ట్రయల్స్ కోసం 'జాతీయ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్'లో పేరు నమోదు చేసుకోనివ్వకుండా డబ్ల్యూఎఫ్ఐ ఆటంకాలు సృష్టిస్తోందని ఫొగాట్ మండిపడింది.ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందిస్తున్న వినేశ్ ఫొగాట్ రెజ్లింగ్‌కు వీడ్కోలు పలికి 20 నెలలు అవుతోంది. పారిస్ విశ్వక్రీడల్లో అధిక బరువు కారణంగా పతకం చేజార్చుకున్న ఆమె.. ఒలింపిక్స్ పతకం లక్ష్యంగా మళ్లీ కుస్తీ పోటీల్లో పాల్గొనాలని నిర్ణయించుకుంది. ఆసియా క్రీడలతో పునరాగమనం చేయాలని భావించిన ఆమెకు అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఉద్దేశపూర్వకంగానే తనకు భారత రెజ్లింగ్ సమాఖ్య అడ్డుపడుతోందని వినేశ్ అంటోంది.'నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌తో నేను పునరాగమనం చేయాలని ఆశిస్తున్నా. అందుకు రిజిస్ట్రేషన్ గడువు ఏప్రిల్ 30వ తేదీ వరకూ ఉంది. నేనే పేరు నమోదు చేసుకునేందుకు ప్రయత్నించగా వెబ్‌సైట్ పోర్టల్‌లో దరఖాస్తు ప్రక్రియ ముగిసింది అని చూపిస్తోంది. ఈ విషయమే రెజ్లింగ్ సమాఖ్య సిబ్బందిని సంప్రదించేందుకు పలుమార్లు ప్రయత్నించాను. కానీ, వారు నా ఫోన్ ఎత్తడం లేదు అని వినేశ్ ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంస్థతో తన గోడును వెళ్లబోసుకుంది. రెజ్లింగ్ సమాఖ్య నుంచి ఇలా తిరస్కారాలకు గుర్వవడం ఇదే మొదటిసారి కాదని, ఫెడరేషన్ కప్ సమయంలోనూ తనకు ఇదే పరిస్థితి ఎదురైందని వినేశ్ వాపోయింది.


'ఫెడరేషన్ కప్‌లో నేను పోటీపడాలనుకున్నా. కానీ, ఆఖరి నిమిషంలో జట్టు ఎంపికలో మార్పులు చేశారు. కాబట్టి నేను పాల్గొనలేకపోయాను. ఇప్పుడు ఆసియా క్రీడలకు సిద్ధమవ్వాలనుకున్న నన్ను నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో పేరు రిజిష్టర్ చేసుకోకుండా అడ్డుపడుతున్నారు. ఇదంతా ఉద్దేశపూర్వంగానే జరుగుతోంది. నేను పునరాగమనం చేయడం డబ్ల్యూఎఫ్ఐకి ఇష్టం లేదనిపిస్తోంది' అని వినేశ్ ఫొగాట్ పేర్కొంది.

## విద్యార్థులు నిబద్ధతతో కలలను సాకారం చేసుకోవాలి : విరాట్ కోహ్లీ



ఢిల్లీ : విద్యార్థులు నిజాయితీ, నిబద్ధతతో తమ కలలను సాకారం చేసుకోవాలని క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ అన్నారు. మంగళవారం ఢిల్లీలోని ఆర్కే పురం డీపీఎస్ జరిగిన క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్ఫూర్తి దాయక సందేశం ఇచ్చారు. విద్యార్థులు చదవును గౌరవించాలన్నారు. చిన్ననాటి తన పాఠశాల అనుభవాలను గుర్తు చేసుకున్నారు.క్రికెట్‌ను తన కెరీర్ మార్గంగా ఎంచుకున్నప్పుడు తన ప్రాధాన్యతలు చిన్నప్పుడే ఎలా మారాయో విద్యార్థులకు విరాట్ వివరించారు. నాకు పాఠశాలల్లో మాట్లాడటం అలవాటు లేదన్నారు. ఇది నాకు కొంచెం ఇబ్బందిగా ఉంటుందన్నారు. ఎందుకంటే నేను క్రికెట్ కోసం చాలా కాలం క్రితమే పాఠశాల వాతావరణానికి దూరమయ్యానని పేర్కొన్నారు.

## ఏం జరుగుతుందో అర్థం కావట్లేదు..! షాక్ లో అక్షర్ పటేల్..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ భాగంగా నిన్న ఢిల్లీలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 9 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిపోయింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఆర్సీబీ బౌలర్ల ధాటికి వరుసగా వికెట్లు కోల్పోయింది. చివరికి 75పరుగలకే ఆలౌటైంది. 76 పరుగుల స్వల్ప స్కోరును ఆర్సీబీ వికెట్ కోల్పోయి 6.3 ఓవర్లలోనే ఛేదించింది. ఈ ఓటమితో ఢిల్లీ ఐపీఎల్ పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో నిలిచింది.ఢిల్లీ గత మ్యాచ్ లో కేఎల్ రాహుల్ 152 పరుగుల భారీ ఇన్నింగ్స్, నితీష్ రాణా 91 పరుగుల సాయంతో 265 పరుగులు స్కోరు చేసినా అదృష్టం కలిసి రాకపోవడంతో పంజాబ్ కింగ్స్ కు మ్యాచ్ ను సమర్పించుకుంది. ఇప్పుడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్ లో కేవలం 75 పరుగులకే కుప్పకూలి అందరికీ షాకిచ్చింది. ఈ చెత్త ఓటమిపై స్పందించిన ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ అసలు ఐపీఎల్ లో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదన్నాడు.ఆర్సీబీ మ్యాచ్ లో ఏం జరిగిందో తనకే తెలియదని, క్రికెట్‌లో ఎప్పుడూ అప్రమ త్తంగా ఉండాలని అక్షర్ పటేల్ తెలిపాడు. మనం ఈ ఓటములను మరిచి ముందుకు సాగాలన్నాడు. తాను కావాలనుకుంటే తప్పులు వెతకవచ్చని, కానీ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో జట్టు విషయాలను తేలికగా తీసుకోవడం మానుకోవాలని డీసీ కెప్టెన్ సలహా ఇచ్చాడు. పంజాబ్ తో మ్యాచ్ లో ఒక క్యాచ్ లేదా, జీటీ మ్యాచ్ లో ఒక పరుగు చేసి ఉంటే తమ జోరు కొనసాగి ఉండేదన్నాడు. కానీ అప్రమత్తంగా ఉండాలని, చేసే పనిలో నిలకడగా ఉండాలని జట్టు సహచరులకు సూచించాడు. ఐపీఎల్‌లో విషయాలను తేలికగా తీసుకోలేరన్నాడు.

## ప్రపంచకప్ పోటీలకు 18 ఏళ్ల స్పిన్నర్.. ఇంగ్లండ్ స్క్వాడ్ ఇదే..

సొంతగడ్డపై జరుగబోయే మహిళల టీ20 వరల్డ్‌కప్ కోసం ఇంగ్లండ్ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. నాటీ సీవర్ బ్రంట్ కెప్టెన్‌గా 15 మందితో కూడిన బృందాన్ని ప్రపంచకప్ పోటీలకు సోమవారం ఇంగ్లండ్, వేల్స్ క్రికెట్ బోర్డు ఎంపిక చేసింది. ఆశ్చర్యంగా 18 ఏళ్ల అమ్మాయి టిల్లీ కార్టిన్ కొలెమన్ సెలెక్టర్లు స్క్వాడ్‌లోకి తీసుకున్నారు. ఈమధ్యే 'ది హండ్రెడ్ లీగ్'లో అదరగొట్టిన ఈ ఎడమచేతి వాటం స్పిన్నర్ తొలి ప్రపంచకప్ ఆడనుంది.

పొట్టి వరల్డ్‌కప్ స్క్వాడ్ ఎంపికలో ఇంగ్లండ్ సెలెక్టర్లు అనుభవంతో పాటు ప్రతిభకు పట్టం కట్టారు. సీనియర్లకు చోటు కల్పించడమే కాకుండా స్పిన్ సంచలనంగా అవతరించిన 18 ఏళ్ల టిల్లీ కార్టిన్ కొలెమన్‌ను మెగా టోర్నీకి ఎంపి చేశారు. ఇటీవలే స్వదేశంలో ముగిసిన మహిళల ది హండ్రెడ్ లీగ్‌లో 9 మ్యాచుల్లోనే 11 వికెట్లు తీసిన ఈ టీనేజర్ .. సదర్న్ బ్రేవ్స్ జట్టు ఫైనల్ చేరడంలో కీలక పాత్ర పోషించింది. అనంతరం దేశవాళీ క్రికెట్‌లోనూ తిపేసిన టిల్లీ ఏడు ఇన్నింగ్స్‌ల్లో 10 వికెట్లతో సెలెక్టర్ల దృష్టిలో పడింది. ప్రపంచకప్‌లో సీనియర్లు సోఫీ ఎకిల్‌స్టోన్, లిన్సే స్మిత్, చార్లీ డీన్‌తో కలిసి టిల్లీ స్పిన్ మ్యాజిక్ చూపించనుంది.

ఇంగ్లండ్ స్క్వాడ్ : నాట్ సీవర్ బ్రంట్, లారెన్ బెల్, అలిసే క్యాప్సే, టిల్లి కార్టిన్ కొలెమన్, చార్లీ డీన్, సోఫియా డంక్లే, సోఫీ ఎకిల్‌స్టోన్, లారెన్ ఫైలెర్, డాని గిబ్సన్, అమీ బోన్స్, ఫ్రెయా కెంప్, హీథర్ నైట్, లిన్సే స్మిత్, ఇస్సీ వాంగ్, డానీ వ్యాట్ హెడ్జ్.



స్క్వాడ్ ఎంపిక అనంతరం హెడ్‌కోచ్ చార్లొట్టే ఎడ్వర్డ్స్ మాట్లాడుతూ.. 'మేము ప్రపంచకప్ స్క్వాడ్‌ను ప్రకటించాం. చాలా కష్టంగా అద్భుతమైన 15 మందిని ఎంపిక చేశాం. సెలెక్షన్ చాలా కష్టంగా అనిపించింది. ప్రతిభావంతులైన చాలామందికి స్క్వాడ్‌లో చోటు దక్కింది. మేము కోరుకున్న జట్టు ఇది. కఠినమైన నిర్ణయాలను సైతం మేము తేలికగా తీసుకోమని చెప్పడానికి ఇది నిదర్శనం.స్వదేశంలో ప్రపంచకప్ ఆడనుండడం ప్రత్యేకమైన ఫీలింగ్' అని తెలిపింది. ఇంగ్లండ్ వేదికగా జూన్ 12 నుంచి మొదలవ్వనుంది.

## ఢిల్లీ ఘోర ఓటమిపై రియాక్ట్ అయిన ఓనర్ పార్థ్ జిందాల్.. అక్షర్ అండ్ కోకి డైరెక్ట్ మెసేజ్



ఐపీఎల్ 2026లో ఢిల్లీ క్యాపిటల్స్ దారుణ ఓటమిని మూటగట్టుకుంది. సొంత గ్రౌండ్‌లో ఆర్సీబీ చేతులో చిత్తు చిత్తుగా ఓడిపోయింది. ప్లే ఆఫ్స్ దగ్గర పడుతున్న సమయంలో ఇలాంటి ఓటమి జట్టు కాన్ఫిడెంట్‌ను దెబ్బ తీసే అవకాశం ఉండటంతో.. ఢిల్లీ క్యాపిటల్స్ ఓనర్ పార్థ్ జిందాల్ ప్లేయర్లకు సపోర్ట్‌గా నిలిచాడు. ఈ ఓటమిని తీసుకోవడం కష్టమే గానీ.. కచ్చితంగా కమ్ బ్యాక్ ఇస్తారన్న నమ్మకం మాకు ఉందంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశాడు.ఢిల్లీ క్యాపిటల్స్ తమ హోం గ్రౌండ్‌లో చిత్తుచిత్తుగా ఓడింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కనీస పోరాటం కూడా ఇవ్వలేకపోయింది. ఆర్సీబీ బౌలర్లు వేసే నిప్పుల్లాంటి బంతులకు బెంబేలెత్తిపోయి వికెట్లు సమర్పించుకున్నారు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు నమోదైన లోయెస్ట్ స్కోర్ ఇదే. 76 పరుగుల టార్గెట్‌ను కనీసం పది ఓవర్లు కూడా నిలువరించలేక విఫలమైంది. అయితే, ఐపీఎల్ 2026 ప్లే ఆఫ్స్ దగ్గరపడుతున్న వేళ ఢిల్లీ క్యాపిటల్స్ ఓటమిపై ఆ జట్టు ఓనర్ పార్థ్ జిందాల్ రియాక్ట్ అయ్యాడు.

అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు కెప్టెన్ రజత్ పటిదార్ బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్‌కి వచ్చిన ఢిల్లీ క్యాపిటల్స్ భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్ బౌలింగ్ దెబ్బకు పిట్టల్లా రాలిపోయింది. కేవలం 8 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన జట్టును 50 పరుగులు దాటించడంలో అభిషేక్ పోరెల్ కీలక పాత్ర పోషించాడు. భువి 3, హేజిల్‌వుడ్ 4 వికెట్లతో రెచ్చిపోవడంతో ఢిల్లీ 75 పరుగులకే ఆలౌట్ అయింది. ఈజీ టార్గెట్‌తో బరిలోకి దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు పవర్ ప్లేలోనే మ్యాచ్‌ని ముగించాలని చూసింది. కానీ తొలి రెండు ఓవర్లలో పెద్దగా పరుగులు రాకపోవడంతో 6.3 ఓవర్లలో 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. జాకబ్ బెతెల్, విరాట్ కోహ్లి, దేవదత్ పడిక్కల్ వరుస బౌండరీలతో ఆర్సీబీకి భారీ విక్టరీని అందించారు.మ్యాచ్ అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ ఓనర్ పార్థ్ జిందాల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా స్పందించాడు. దారుణ పరాభవంతో ఉన్న జట్టుకు అండగా నిలిచాడు. ప్లే ఆఫ్స్ దగ్గరవుతున్న సమయంలో ఇలాంటి ఓటమి జట్టు కాన్ఫిడెంట్‌ను దెబ్బతీసే ప్రమాదం ఉండటంతో.. ప్లేయర్లపై తనకు నమ్మకం ఉందని, కచ్చితంగా పోరాడతారంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. "ఇంతకు ముందు కంటే ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్ ఇంకా బలంగా ఉండాలి. ఈ ఓటమి తీసుకోవడానికి చాలా కష్టమే. కానీ మీతోనే ఉన్నాము, మీరు పోరాడుతారనే నమ్మకం మాలో ఉంది" అంటూ పోస్ట్‌లో పేర్కొన్నాడు.ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 8 మ్యాచ్‌లలో మూడు విజయాలు మాత్రమే సాధించింది. అందులో మొదటి రెండు మ్యాచ్‌లలోనే రెండు విజయాలు సాధించగా.. ఆ తర్వాత వరుసగా ఓడిపోతూ వస్తోంది. బెంగళూరులో ఆర్సీబీని ఓడించిన ఢిల్లీ.. తమ సొంతగడ్డపై బెంగళూరు చేతిలో ఓటమిపాలయింది. ప్లే ఆఫ్స్‌కు చేరుకోవాలంటే ఢిల్లీ క్యాపిటల్స్ మిగిలిన ఆరు మ్యాచ్‌లలో ఐదు గెలిచి తీరాల్సిందే.

## వైభవ్ సూర్యవంశీ గురించి షూటర్ మనూ భాకర్ ఏమన్నారు.. సోషల్ మీడియాలో చర్చ



న్యూఢిల్లీ: యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ గురించి షూటర్ మనూ భాకర్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. 15 ఏళ్ల వైభవ్ ఐపీఎల్‌లో దుమ్మురేపుతున్నాడు. భారీ షాట్లు కొడుతూ కీలక ఇన్నింగ్స్‌లు ఆడుతున్నాడు. అతను కాబోయే సూపర్‌స్టార్ క్రికెటర్ అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల ముగిసిన టీ20 అండర్ 19 వరల్డ్ కప్‌లోనూ అతను రఫాడించిన విషయం తెలిసిందే. ఇక ఢిల్లీలో జరుగుతున్న నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఈవెంట్‌లో షూటర్ మనూ భాకర్‌ను ఓ రిపోర్టర్ ప్రశ్న వేశారు. క్రికెటర్ సూర్యవంశీ గురించి ఆమెను అడిగారు. ఆ ప్రశ్నకు మనూ భాకర్ బదులిస్తూ.. ఒకవేళ మెంటర్‌షిప్ బాగుంటే, అతని చుట్టున్న వ్యక్తులు మంచివారైతే, అప్పుడు వయసు కేవలం సంఖ్య మాత్రమే అవుతుందని, ట్యాలెంట్‌కు వయసుతో సంబంధం లేదని ఆమె అన్నారు. 60 ఏళ్ల వయసూలోనూ, ఆరెళ్ల వయ సూలోనూ గొప్ప సంఘటనలు జరుగు తాయని, అతని చుట్టున్న వ్యక్తులు అతనికి సరైన మార్గదర్శనం చేస్తే, అతన్ని గైడ్ చేస్తే , బహుశా అతనో పెద్ద స్టార్ అవుతారని ఆశిస్తు న్నట్లు మనూ భాకర్ తెలిపారు.షూటర్ మనూ భాకర్ చేసిన వ్యాఖ్యలపై ఆన్‌లైన్‌లో స్పందనలు వస్తున్నాయి. కేకేఆర్ మాజీ టీం డైరెక్టర్ జోయ్ భట్టాచర్యా తన ట్వీట్‌లో ఆ ప్రశ్న అడిగిన తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. భాకర్ ఓ ఒలింపిక్ మెడలిస్ట్ అని, వైభవ్ గురించి ఏమనుకుంటున్నారని ఆమెను అడగడం సబబుగా లేదని, ఆమె సాధించిన ఘనతలను చులకన చేసినట్లు అవుతుందన్నారు. మనూ భాకర్ గురించి వైభవ్ అడగండి, అప్పుడు అతను ఇచ్చే లుక్స్ చూడండి అంటూ ఆయన కామెంట్ చేశారు. కొందరు ఆన్‌లైన్ యూజర్లు జర్నలిస్టు వేసిన ప్రశ్నను తప్పుపట్టారు. క్రికెటర్ల గురించి షూట ర్లను ఎందుకు అడుగుతున్నారని కామెంట్ చేశారు. షూటర్ మనూ భాకర్ 2024 పారిస్ ఒలింపిక్స్‌లో రెండు కాంస్య పతకాలను గెలుచుకున్నది. 10మీ పిస్తోల్ ఈవెంట్‌లో తొలుత, ఆ తర్వాత 10మీ పిస్తోల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో రెండో కాంస్య పతకాన్ని భాకర్ గెలుచుకున్న విషయం తెలిసిందే. ఒకే ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్ గెలిచిన ఇండియన్ అథ్లెట్‌గా ఆమె ఘనత సాధించింది.

## మెగాఫోన్ పట్టనున్న ఫరియా.. డైరెక్షన్ కోసం కథలు రాస్తున్న చిట్టి

టాలీవుడ్ నటి ఫరియా అబ్దుల్లా 'గాయపడ్డ సింహం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. తరుణ్ భాస్కర్ హీరోగా నటించిన ఈ సినిమాలో ఆమె వ్లాగర్ పాత్రలో కనిపిం చనుంది. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె ఈ కొత్త విషయాన్ని వెల్లడించింది. త్వరలో దర్శకురాలిగా కొత్త ప్రయాణం ప్రారంభించాలని ఆశ పడుతోంది. ప్రస్తుతం కొన్ని కథలు రాస్తున్నానని, వచ్చే ఏడాది తన దర్శకత్వంలో సినిమా ప్లాన్ చేస్తున్నానని స్పష్టం చేసింది. దర్శకత్వం పట్ల ఆసక్తి కనబరుస్తున్న ఫరియా ప్రయాణం ఎలా సాగుతుందో చూడాలి.'జాతిరత్నాలు' సినిమాతో హీరోయిన్ గా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది ఫరియా అబ్దుల్లా . చిట్టి పాత్రలో తన స్క్రీన్ ప్రెజన్స్, క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ తో ఆకట్టుకుంది. తొలి సినిమాతోనే భారీ సక్సెస్ అందుకుని, యూత్ లో క్రేజ్ సంపాదించుకుంది. ఫరియా హీరోయిన్ గా నటించిన 'గాయపడ్డ సింహం' అనే చిత్రం విడుదలకు సిద్ధమైంది. ప్రమోషన్స్‌లో భాగంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకుంది. ఈ సందర్భంగా ఫిలిం డైరెక్టర్ అవ్వాలనే తన మనసులోని కోరికను బయటపెట్టింది.

'గాయపడ్డ సింహం' సినిమాలో తరుణ్ భాస్కర్ హీరోగా.. ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి హీరోయిన్లుగా నటించారు. ఇందు లో



తను ఒక మంచి క్యామియో రోల్ చేస్తున్నానని, శాలిని అనే వ్లాగర్ పాత్రలో కనిపిస్తానని ఫరియా తెలిపింది. తరుణ్ భాస్కర్ తో ఒక రొమాంటిక్ ట్రాక్ కూడా ఉంటుందని, డైరెక్టర్ కశ్యప్ చాలా డిఫరెంట్‌గా రాశారని చెప్పింది. ఆయన క్రియేట్ చేసిన యూనివర్స్, క్యారెక్టర్స్ అన్నీ చాలా హిలేరియస్ గా వచ్చాయని వెల్లడించింది. ఇది మల్టిపుల్ లేయర్స్‌లో జరిగే కథ అని, ప్రతి పాత్రకి ప్రాముఖ్యత ఉంటుందని, తన క్యారెక్టర్‌లో కామెడీ ఎలిమెంట్ ఎక్కువగా ఉంటుందని, క్యారెక్టర్ రైటింగ్ చాలా ఫన్నీగా ఉందని, సినిమా చూసిన ఆడియన్స్ కి మళ్లీ చూడాలని అనిపిస్తుందని అంటోంది ఫరియా.

కథ నచ్చితే తన పాత్ర నిడివి గురించి పట్టించుకోకుండా తప్పకుండా వర్క్ చేస్తానని ఫరియా అబ్బుల్లా చెబుతోంది. ఈ సినిమా కథ చాలా క్రేజీగా ఉంటుందని, వినగానే కొత్తగా అనిపించిందని, ఖచ్చితంగా ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారని ధీమా వ్యక్తం చేస్తోంది. "తరుణ్ భాస్కర్ చాలా సరదాగా ఉంటారు. ఆయన కామెడీ టైమింగ్ నెక్స్ట్ లెవెల్‌లో ఉంటుంది. ఆయనతో వర్క్ చేస్తున్నప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. ఆయన చిన్న ఎక్స్‌ప్రెషన్ ఇచ్చినా నాకు నవ్వు వచ్చేస్తుంది. సినిమా ఫైనల్ అవుట్‌పుట్ చూశా. చాలా అద్భుతంగా వచ్చింది. ఖచ్చితంగా హిట్ అవుతుందని నమ్మకం ఉంది" అని ఫరియా చెప్పింది. ఇందులో శ్రీవిష్ణు క్యారెక్టర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుందని, ఆ పాత్రను చాలా బాగా డిజైన్ చేశారని తెలిపింది.'గాయపడ్డ సింహం' సినిమాలో హీరోకి హ్యాండ్ ఇచ్చే అమ్మాయి పాత్రలో మానస కనిపిస్తే, హ్యాండ్ పట్టుకునే అమ్మాయిగా తాను నటించానని ఫరియా నవ్వుతూ చెప్పింది. "దర్శకుడు కశ్యప్ ఈ చిత్రంలో యాక్షన్, రొమాన్స్, కామెడీ ఇలా అన్ని ఎలిమెంట్స్‌ను కలిపి హిలేరియస్‌గా తెరకెక్కించారు. ఆయన ఈ సినిమాలో ఒక క్యారెక్టర్ కూడా చేశారు. ఆయన యాక్టింగ్, డైరెక్షన్ రెండూ అద్భుతంగా ఉన్నాయి. తరుణ్ భాస్కర్, జేడీ చక్రవర్తి, పవన్.. ఇలా సినిమాలో చాలా మంది దర్శకులు ఉన్నారు. వారితో కలిసి పని చేయడం మంచి అనుభవం.

## 'హింసకు ముందు నిశ్శబ్దం'.. చిరంజీవి లుక్ లాక్.. మెగా అప్డేట్ ఇచ్చిన బాబీ కొల్లి

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న 'మెగా 158' చిత్రం నుండి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా కోసం చిరు లుక్ టెస్ట్ పూర్తయిందని, త్వర లోనే షూటింగ్ ప్రారంభించబోతున్నామని బాబీ ప్రకటించారు. 'హింసకు ముందు నిశ్శబ్దం' అంటూ పెట్టిన క్యాప్షన్ మెగా అభిమానుల్లో అంచనాలను పెంచేసింది. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం త్వరలోనే ముహూర్త వేడుక జరుపుకోనుంది. బాబీ ఈసారి చిరంజీవిఐ మరింత పవర్‌ఫుల్ మాస్ రోల్‌లో చూపించబోతున్నట్లు స్పష్టమవుతోంది.'పి ాంసకు ముందు నిశ్శబ్దం'.. చిరంజీవి లుక్ లాక్.. మెగా అప్డేట్ ఇచ్చిన బాబీ కొల్లి 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టిన మెగాస్టార్ చిరంజీవి.. బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరించడానికి రెడీ అవుతున్నారు. శ్రీకాంత్ ఓదెల, బాబీ కొల్లి వంటి దర్శకులతో వర్క్ చేయబోతున్నారు. బాబీ దర్శకత్వంలో ఆయన



నటిస్తున్న సినిమాని ప్రస్తుతానికి 'మెగా 158' అనే వర్కింగ్ టైటిల్ తో పిలుచుకుంటున్నారు. ఇప్పటికే ఈ సినిమాని అధికారికంగా ప్రకటించారు కానీ, ఇంకా సెట్స్ మీదకు తీసుకెళ్లలేదు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్ ను డైరెక్టర్ బాబీ పంచుకున్నారు.చిరు – బాబీ సినిమాని కేవీఎన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించనుంది. ఇటీవల కాలంలో ఈ బ్యాన ర్ లో రూపొందుతున్న సినిమాలన్నీ ఏదొక విధంగా ఇబ్బందుల్లో చిక్కుకు ంటున్నాయి. ఈ నేపథ్యంలో 'మెగా 158' ప్రాజెక్ట్ ఆగిపోయిందనే పుకార్లు పుట్టుకొచ్చాయి. దీనిపై మేకర్స్ స్పందిస్తూ.. రూమర్స్ నమ్మొద్దని, అనుకున్న ప్రకారమే సెట్స్ పైకి వస్తుందని ప్రకటించింది. ఇప్పుడు లేటెస్ట్ అప్డేట్ తో మరోసారి పుకార్లకు ఫుల్ స్టాప్ పెట్టారు. చిరంజీవి పాత్రకు సంబంధించిన లుక్ టెస్ట్ పూర్తయిందని ప్రకటించారు. బాబీ సినిమాలో చిరు లుక్, డ్రెస్సింగ్ స్టైల్ ఎలా ఉండాలనే దానిపై కసరత్తులు చేశారు. తాజాగా లుక్ లాక్ అయినట్లు బాబీ ట్వీట్ చేశారు . త్వరలోనే షూటింగ్ స్టార్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. చిరంజీవి ఫొటోషూట్‌కు సంబంధించిన ఫొటోను షేర్ చేస్తూ 'హింసకు ముందు నిశ్శబ్దం' అనే క్యాప్షన్ పెట్టారు. "ఈ రోజు మెగాస్టార్ చిరంజీవి గారితో చవీవస్తుు158 లుక్‌ను ఖరారు చేశా ము. ఈ ప్రయాణాన్ని ప్రారంభించడానికి ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను" అని దర్శకుడు పేర్కొన్నారు.

## ప్రశాంత్ నీల్ భారీ స్కెచ్.. తారక్ కోసం రంగంలోకి రాజీవ్ కనకాల: 'డ్రాగన్' మూవీలో క్రేజీ రోల్

గ్లోబల్ స్టార్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'డ్రాగన్' (వర్కింగ్ టైటిల్) గురించి ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ చిత్రంలో ఎన్టీఆర్ హిట్ సెంటిమెంట్ నటుడు రాజీవ్ కనకాల కీలక పాత్ర పోషిస్తున్నట్లు స్వయంగా ఆయనే ధృవీకరించారు. 'గోదారి గట్టుపై' చిత్ర ఈవెంట్‌లో పాల్గొన్న రాజీవ్.. చాలా ఏళ్ల తర్వాత తారక్‌తో కలిసి నటిస్తున్నానని, మే 7 నుంచి షూటింగ్‌లో పాల్గొంటానని తెలిపారు. రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం 2027 జూన్ 11న విడుదల కానుంది. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ – సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కలయికలో రూపొందుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం గురించి ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది.




'డ్రాగన్' (వర్కింగ్ టైటిల్) పేరుతో తెరకెక్కుతున్న ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాలో ఎన్టీఆర్ సరసన కన్నడ భామ రుక్మిణి వసంత్ నటిస్తోంది. మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ సినిమా గ్లింప్స్ మరియు టైటిల్ అనౌన్స్‌మెంట్ ఉండబోతోందని వార్తలు వస్తుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. ఈ చిత్రాన్ని జూన్ 11, 2027న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ఇటీవల మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాలో ఒక కీలక పాత్ర గురించి గత కొద్ది రోజులుగా వినిపిస్తున్న వార్తలకు నటుడు రాజీవ్ కనకాల తెరదించారు. తన కొత్త చిత్రం 'గోదారి గట్టుపై' ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన... ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ సినిమాలో తాను నటిస్తున్నట్లు అధికారికంగా ధృవీకరించారు. 'చాలా ఏళ్ల తర్వాత మళ్ళీ తారక్‌తో కలిసి పని చేస్తున్నాను. మే 7వ తేదీ నుంచి షూటింగ్‌లో పాల్గొంటాను. ప్రస్తుతానికి ఇంతకు మించి మరేమీ చెప్పలేను.. ఒకవేళ ఏదైనా లీక్ చేస్తే నన్ను సినిమా నుంచి తీసేస్తారేమో' అని రాజీవ్ సరదాగా వ్యాఖ్యానించారు.ఎన్టీఆర్ సినిమాల్లో రాజీవ్ కనకాల ఉండటం ఒక హిట్ భావిస్తారు.

## టాలీవుడ్ బాక్సాఫీస్ కింగ్ 'పోకిరి'కి 20 ఏళ్లు... ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసిన పండుగాడు

టాలీవుడ్ బాక్సాఫీస్ చరిత్రను తిరగరాసిన 'పోకిరి' చిత్రం నేటితో (ఏప్రిల్ 28, 2026) విజయవంతంగా 20 ఏళ్లు పూర్తి చేసుకుంది. 2006లో పూరి జగన్నాథ్–మహేష్ బాబు కాంబినేషన్‌లో వచ్చిన ఈ చిత్రం అప్పట్లోనే ?66 కోట్లకు పైగా వసూళ్లను సాధించి సరికొత్త రికార్డులను సృష్టించింది. కేవలం ?12 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా, ?30 కోట్ల షేర్ మార్కును దాటిన తొలి తెలుగు చిత్రంగా నిలిచింది. పండుగాడి మేనరిజమ్స్, మణిశర్మ సంగీతం, మరియు ఆ ఊహించని క్లైమాక్స్ ట్విస్ట్ ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి.

తెలుగు సినీ చరిత్రలో ఎన్నో బ్లాక్‌బస్టర్లు ఉన్నా కొన్ని సినిమాలు మాత్రం ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయాయి.

అలాంటివాటిలో ' పోకిరి ' ముందు వరుసలో ఉంటుంది. ఇంకా క్లారిటీగా చెప్పాలంటే తెలుగు సినిమా చరిత్రను 'పోకిరి'కి ముందు.. 'పోకిరి'కి తర్వాత అని విభజించవచ్చు.



సరిగ్గా రెండు దశాబ్దాల క్రితం ఇదే రోజున (ఏప్రిల్ 28, 2006) వెండితెరపై ఒక మెరుపు మెరిసింది. అదే సూపర్ స్టార్ మహేష్ బాబు, డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో వచ్చిన సంచలన చిత్రం 'పోకిరి'. నేటితో (ఏప్రిల్ 28, 2026) ఈ అద్భుత దృశ్యకావ్యం 20 వసంతాలను పూర్తి చేసుకుంది. క్లాప్ కొట్టిన చిరంజీవి.. 15 రోజుల షూటింగ్... రామ్‌చరణ్ 'మెరుపు' ఎందుకు ఆగిపోయింది?

మైండ్ బ్లాకింగ్ ట్విస్ట్‌సినిమా ఆరంభం నుండి పండుగాడు అనే ఒక లోకల్ గ్యాంగ్‌స్టర్‌గా, ఎవరికీ తలవంచని మొండివాడిగా మహేష్ బాబు కనిపిస్తారు. కానీ క్లైమాక్స్‌లో అతను ఒక అండర్ కవర్ ఐపీఎస్ ఆఫీసర్ (కృష్ణ మనోహర్) అని తెలిసే సీన్ అప్పట్లో థియేటర్లలో ప్రేక్షకులకు పూనకాలు తెప్పించింది. ఈ ఒక్క ట్విస్ట్ సినిమా రేంజ్‌ను ఎక్కడికో తీసుకెళ్లిపోయింది. పూరి జగన్నాథ్ మేకింగ్ స్టైల్, మహేష్ బాబు అల్ట్రా మోడ్రన్ లుక్, మేనరిజమ్స్ ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశాయి.

## క్లాప్ కొట్టిన చిరంజీవి.. 15 రోజుల షూటింగ్... రామ్‌చరణ్ 'మెరుపు' ఎందుకు ఆగిపోయింది



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కెరీర్‌లో మర్చిపోలేని ప్రాజెక్ట్ 'మెరుపు'. 'మగధీర' తర్వాత భారీ అంచనాలతో 2010 ఏప్రిల్ 30న ప్రారంభమైన ఈ స్పోర్ట్స్ డ్రామా, కేవలం 15 రోజుల షూటింగ్ తర్వాత అర్ధాంతరంగా ఆగిపోయింది. దర్శకుడు ధరణి చెప్పిన కథపై మెగాస్టార్ చిరంజీవికి నమ్మకం ఉన్నా, బడ్జెట్ అదుపు తప్పడం, షూట్ చేసిన రష్ ఆశించిన స్థాయిలో లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. 35 కోట్ల బడ్జెట్ కాస్తా ?45 కోట్లకు చేరడం, కేవలం తొలి షెడ్యూల్‌కే ?8 కోట్లు ఖర్చు కావడంతో నిర్మాత ఆర్.బి. చౌదరి ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నారు.చిత్ర పరిశ్రమలో కొన్ని సినిమాలు అనౌన్స్మెంట్ రోజే అంచనాలను ఆకాశానికి తీసుకెళ్తాయి. కానీ రకరకాల కారణాల వల్ల కొన్ని క్రేజీ ప్రాజెక్టులు సెట్స్ పైకి వెళ్లకుండానే ఆగిపోతుంటాయి, మరికొన్ని కొంత షూటింగ్ పార్ట్ అయ్యాక అటకెక్కుతుంటాయి. టాలీవుడ్‌లో ఇలా అర్ధాంతరంగా ఆగిపోయిన సినిమాల గురించి చర్చ వస్తే మెగా అభిమానులకు మొదట గుర్తొచ్చే పేరు రామ్ చరణ్ 'మెరుపు'.'మగధీర' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత రామ్ చరణ్ క్రేజ్ మావవాలుగా లేదు. సరిగ్గా అదే సమయంలో తమిళ్ దర్శకుడు ధరణి దర్శకత్వంలో 2010 ఏప్రిల్ 30న 'మెరుపు' సినిమా ఘనంగా ప్రారంభమైంది. సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆర్.బి. చౌదరి నిర్మించిన ఈ చిత్రానికి మెగాస్టార్ చిరంజీవి స్వయంగా క్లాప్ కొట్టారు. ఇదొక స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ మూవీ కావడంతో చిరంజీవి 'విజేత' లాంటి క్లాసిక్ అవుతుందని చరణ్ ఎంతో ఎగ్జైట్ అయ్యి ఈ ప్రాజెక్టుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఈ సినిమా ప్రారంభం నుంచే హీరోయిన్ల విషయంలో ఒడిదుడుకులు ఎదుర్కొంది. ముందుగా బాలీవుడ్ భామ షాజన్ పదాంసిని అనుకున్నా ఫోటో షూట్ తర్వాత ఆమె ప్లేస్‌లో కాజల్ అగర్వాల్‌ను ఎంపిక చేశారు. అయితే డేట్స్ సర్దుబాటు కాక కాజల్ తప్పుకోవడంతో ఇలియానాని సంప్రదించారు. ఇలా షూటింగ్ మొదలవ్వకముందే సినిమాకు ఆటంకాలు ఏర్పడ్డాయి.పిల్లల్ని కనాలంటే పెళ్లెం దుకు?.. వివాహం చేసుకోకుండానే నేను తల్లిన వుతా – దివ్య సత్యరాజ్‌సినిమా ఆగిపోవ డానికి ప్రధానంగా రెండు బలమైన కారణాలు ఉన్నాయి. ముందుగా ఈ సినిమాకు ?35 కోట్ల బడ్జెట్ అనుకున్నారు. కానీ డైరెక్టర్ ధరణి మరో ?10 కోట్లు అదనంగా అడిగేసరికి నిర్మాత ఆర్.బి. చౌదరి వెనకడుగు వేశారు. చిరంజీవి నచ్చజెప్పడంతో చెన్నైలో 15 రోజుల పాటు షూటింగ్ జరిగింది. అయితే కేవలం ఆ 15 రోజులకే దాదాపు ?8 కోట్లు ఖర్చవ్వడం నిర్మాతలను షాక్‌కు గురిచేసింది. షూటింగ్ జరిగినంత వరకు రష్ చూసిన చిరంజీవికి అవుట్‌పుట్ అంతగా నచ్చలేదు. స్క్రిప్ట్‌లో మార్పులు చేయమని సూచించినా అనుకున్న విధంగా ఫలితం రాదని భావించి డైరెక్టర్ ధరణితో మాట్లాడి ప్రాజెక్టును ఆపేయాలని నిర్ణయించారు.అదే సమయంలో ఇదే బ్యానర్‌లో సంపత్ నంది దర్శకత్వంలో 'రచ్చ' సినిమా సెట్స్‌పైకి పడిపోయింది.

## ధనుష్ ఖాతాలో మరో హిట్టు..

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ సినిమా అంటే అటు తమిళ ప్రేక్షకులతోపాటు తెలుగు ప్రేక్షకులు కూడా తెగ ఎదురు చూస్తుంటారు. ఆయన ఎంచుకునే కథలు అలా ఉంటాయి. గతేడాది కుబేర, ఇడ్లీ కొట్టు, తేరే ఇష్క్ మేన్ ఇలా ఏకంగా మూడు సినిమాలతో అలరించిన ధనుష్ ఈ ఏడాది 'కర' సినిమాతో అలరించేందుకు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఈ మూవీకి విఘ్నేశ్ రాజా దర్శకత్వం వహించారు. ధనుష్ సరసన హీరోయిన్ గా మమితా బైజు నటించింది. వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ బ్యానర్ పై ఐషరి కె గణేష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఏప్రిల్ 30న తమిళంతోపాటుగా తెలుగులోనూ ఈ మూవీ రిలీజ్ కానుంది. ఇక ధనుష్ సినిమా కావడంతో ఈ మూవీపై అంచనాలు భారీగా నెలకున్నాయి.

ఇటీవల హైదరాబాద్ లో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ధనుష్, మమితా బైజు జంట సందడి చేశారు. ఈ కార్యక్రమానికి గెస్టులుగా హాజరైన మెగా హీరో సాయి దుర్గ తేజ్,



దర్శకులు బుచ్చిబాబు సానా, వెంకీ అట్లూరి సినిమా సక్సెస్ సాధించాలని విష్ చేశారు. ఈ వేడుకలో ధనుష్ మాట్లాడతూ.. ఇదొక సాధారణ యువకుడి కథ అని అన్నారు. కుబేర, ఇడ్లీ కొట్టు తర్వాత మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నట్లు తెలిపారు.కర మూవీ కథ విషయానికి వస్తే.. ఇది గ్రామీణ ప్రాంత నేపథ్యంలో సాగుతుంది. ఓ గ్రామానికి చెందిన యువకుడిగా ధనుష్ నటించారు. ఆయన పాత్ర పేరు కరస్వామి. అతను ఓ దొంగ. అయితే ఆ పని మానేసి మళ్లీ ఊరికి తిరిగి వస్తాడు. కానీ కొన్ని కారణాలతో మళ్లీ దొంగగా మారతాడు. బ్యాంకుల్ని లూటీ చేస్తుంటాడు. కర బ్యాంకులను ఎందుకు లక్ష్యంగా పెట్టుకున్నాడు.

## "కింగ్ 100" కోసం రంగంలోకి లక్కీ బ్యూటీ.. హిట్ కొట్టడం పక్కా



అక్కినేని నాగార్జున ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. ఇటీవల కుభేర, కూలీ సినిమాల్లో వైవిధ్య పాత్రలతో అలరించిన ఆయన.. ఇప్పుడు తన 100వ సినిమా కోసం సిద్ధ మవుతున్నారు. రీసెంట్ గానే ఈ చిత్రానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కింగ్ 100 అనే వర్కింగ్ టైటిల్‌తో కార్తీక్ అనే తమిళ దర్శకుడు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. నాగ్ తన సొంత ప్రొడక్షన్ లో నిర్మిస్తున్న ఈ మూవీ పవర్ ఫుల్ యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్ కలబోసిన చిత్రంగా తీర్చిదిద్దుతున్నామని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఈ సినిమా పొలిటికల్ డ్రామా నేపథ్యంలో సాగబోతోందని వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా ఈ కథ సీఎం పదవి కోసం జరిగే రాజకీయ సంఘర్షణల చుట్టూ తిరుగుతుందనే టాక్ ఇండస్ట్రీలో హల్‌చల్ చేస్తోంది.కాగా ఈ సినిమాలో హీరోయిన్‌గా ప్రముఖ నటి టబు నటిస్తున్నట్లు సమాచారం. తన అఫీషియల్ అకౌంట్‌లో "వి బిగిన్ కింగ్ 100" అని పోస్ట్ పెట్టి కన్ఫాం చేసేసింది టబు. దీంతో గత కొన్ని రోజులుగా వీరిద్దరూ స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారా లేదా అన్న అనుమానాలకు ఈ పోస్ట్ ఫుల్ స్టాప్ పెట్టేసింది. టబు పాత్ర కూడా రాజకీయ నేపథ్యంతో ఉన్న మహిళగా కనిపించబ ోతున్నారని సమాచారం. దాదాపు 27 ఏళ్ల తర్వాత మళ్లీ వీరిద్దరూ కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారు. నాగార్జునతో ఆమె సీన్స్ సినిమాకు స్పెషల్ హైలైట్ కానున్నాయని ఫిల్మ్ నగర్ టాక్.మరోవైపు ఈ సినిమాలో మరో హీరోయిన్‌గా అనుష్క శెట్టిని కూడా తీసుకురావాలనే యోచనలో ఉన్నారని తెలుస్తోంది. ఇందుకోసం నిర్మాతలు ఇప్పటికే ఆమెతో చర్చలు జరిపినట్లు సమాచారం. అనుష్క పాత్ర చిన్నదే అయినా, చాలా ఇంపాక్ట్‌ఫుల్‌గా ఉండబోతోందని, ఆమె కోసం ప్రత్యేకంగా ఓ సీక్వెన్స్ రాసినట్లు తెలిసింది. ఒకవేళ ఇది నిజమైతే, నాగార్జున–అనుష్క జోడీ మళ్లీ తెరపై కనిపించనుందనే వార్త ఫ్యాన్స్‌లో ఉత్సాహం రేకెత్తిస్తోంది.డ్యూయల్ రోల్..ఈ సినిమాలో స్పెషల్ ఎట్రాక్షన్‌గా నాగార్జున డ్యూయల్ రూల్ లో కనిపించనున్నట్లు సమాచారం. ఒక పాత్ర రాజకీయ రంగంలో శక్తివంతమైన లీడర్ అయితే, మరో పాత్ర ఆయన యువకుడిగా ఉన్న కాలంలో చెబుతున్నారు.

## లక్ష్మీపార్వతి అన్నం కలిపి తినిపించేవారు.. బర్త్ డేకి కాస్ట్లీ గిఫ్ట్ ఇచ్చారు

తెలుగు చిత్ర పరిశ్రమలో మంచు ఫ్యామిలీకి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. కలెక్షన్ కింగ్ మోహన్ బాబు కుమార్తెగా టాలీవుడ్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది మంచు లక్ష్మి. కేవలం నటిగానే కాకుండా.. నిర్మాతగా, గాయనిగా, వ్యాఖ్యాతగా తన బహుముఖ ప్రజ్ఞను చాటుకుంటూ సినీరంగంలో ప్రత్యేక స్థానం సంపాదించారు. తెలుగుతో పాటు ఇతర భాషల చిత్రాల్లోనూ అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న ఆమె.. ప్రస్తుతం ముంబైకి మకాం మార్చారు.

ఇటీవల ఒక యూట్యూబ్ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మంచు లక్ష్మి తన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాల గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా దివంగత నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్)తో తనకున్న అనుబంధం గురించి ఆమె



వివరించారు.కాగా మోహన్ బాబు సీనియర్ ఎన్టీఆర్‌తో కలిసి అనేక విజయవంతమైన చిత్రాలలో నటించారు. అంతేకాకుండా, ఎన్టీఆర్ మోహన్ బాబు నిర్మాణ సంస్థలోనూ సినిమాలు చేశారు. ఈ వృత్తిపరమైన సాన్నిహిత్యం కారణంగా మంచు కుటుంబ పిల్లలు ఎన్టీఆర్‌కు చాలా దగ్గరయ్యారు. ఈ నేపథ్యంలో లక్ష్మి ఎన్టీఆర్ గురించి తన బాల్యపు జ్ఞాపకాలను పంచుకున్నారు.ఈ మేరకు ఆమె మాటాడుతూ.. చిన్నప్పుడు నేను ఎన్టీఆర్ అంకుల్ ఇంటికి రెగ్యులర్‌గా వెళ్లేదాన్ని. ఆయనను అంకుల్ అని పిలుస్తా. ఆయనకు చాలా క్లోజ్. మా ఇంటికి వెళ్ళినట్లే వాళ్ళ ఇంటికి వెళ్ళేదాన్ని. సీఎం అయ్యాక కూడా తరచుగా ఆయన ఇంటికి వెళ్ళేదాన్ని. నేను వెళ్ళినప్పుడల్లా పెద్ద గ్లాసు నిండా పాలు ఇచ్చేవాళ్ళు. కానీ అవి తాగడానికి కష్టపడేదాన్ని. లక్ష్మి పార్వతి కూడా నన్ను చిన్న పిల్లలా బాగా చూసుకునేవారు. రాత్రి పూట డిన్నర్ టైంకి వెళ్తే ఆవిడే అన్నం కలిపి ఎన్టీఆర్ కి నాకు తినిపించేవారు. ఒకసారి నా పుట్టిన రోజుకు బంగారం, డైమండ్స్ ఉన్న రింగ్ గిఫ్ట్ ఇచ్చారు. అప్పుడు ముఖ్యమంత్రి నాకు గిఫ్ట్ ఇచ్చారని అందరూ కుళ్లుకున్నారని చెప్పుకొచ్చారు.అంతే కాకుండా ఒకసారి నేను ఇంటర్మీడియెట్ చెప్పానన్నారు.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State.
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State.
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.